# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com


## ప్రజలకు శ్రీ కృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలిపిన సీఎం కేసీఆర్

హైదరాబాద్, ఆగష్టు 19: దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ కోసం శ్రీ కృష్ణ భగవానుడు భువిపై అవతరించిన పర్వదినం శ్రీ కృష్ణాష్టమి. అందరి జీవితాల్లో అడ్డంకులు తొలగించి సుఖ సంతోషాలు నింపాలని కోరుకుంటూ రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన కూ యాప్ ద్వారా రాష్ట్ర ప్రజలందరికీ శ్రీ కృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలిపారు.


హైదరాబాద్ శనివారం 20-8-2022 RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి:29 సంచిక: 16 పేజీలు:6 వెల: రూ.1/-


## ఎనిమిదేండ్లలో అద్భుత ప్రగతి సాధించిన తెలంగాణ: మంత్రి కేటీఆర్

హైదరాబాద్, ఆగష్టు 19: ఏనిమిదేండ్లలో తెలంగాణ అద్భుతమైన ప్రగతిని సాధించిందని మంత్రి కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో తలసరి ఆదాయం రెట్టింపు అయిందని చెప్పారు. 2014లో తెలంగాణ జీఎస్‌డీపీ రూ.5.6 లక్షల కోట్లుగా ఉండేదని, 2022 నాటికి అది రూ.11.55 లక్షల కోట్లకు చేరిందన్నారు. ప్రధానితో జరిగిన సమావేశంలో ఇదేవిషయం చెప్పానని వెల్లడించారు. హైదరాబాద్ రాయదుర్గం నాలెడ్జ్ సిటీలో ఉన్న టీ-హబ్‌లో జరిగిన డిప్లొమాటిక్ ఔట్‌రిచ్ కార్యక్రమంలో మంత్రి కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం 'త్రీఐ' మంత్రతో శరవేగంగా తెలంగాణ అన్నిరంగాల్లో ముందంజలో ఉందన్నారు. వ్యవసాయ రంగం, ఐటీ, పారిశ్రామిక రంగాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు. 20 లక్షల ఎకరాల్లో ఆయిల్ పాం సాగవుతున్నదని వెల్లడించారు.

తెలంగాణ ప్రభుత్వం నీటిపారుదల, సంక్షేమ పథకాలకు పెద్దఎత్తున నిధులు కేటాయిందన్నారు. ఫార్మస్యూటికల్ హబ్, బయోసైన్స్ హబ్‌గా ఉందని చెప్పారు. ఏరోస్పేస్ రంగంలో అద్భుతమైన ప్రగతి సాధించిందని తెలిపారు. అమెరికా అధ్యక్షుడు ఉపయోగించే హెలికాప్టర్ విడిభాగాలు ఇక్కడే తయారవుతాయని వెల్లడించారు.

15 వందలకుపైగా మల్టీనేషన్ కంపెనీలు హైదరాబాద్‌లో కొలువుదీరాయని మంత్రి కేటీఆర్ చెప్పారు. గూగుల్, అమెజాన్, మైక్రోసాఫ్ట్, మెటా లాంటి కంపెనీలు అమెరికా తర్వాత తమ సెకండ్ బ్రాంచిని హైదరాబాద్‌లో ప్రారంభించాయని వెల్లడించారు. ప్రపంచంలో భారత్ నంబర్ వన్‌లో ఉండాలంటే ఇన్నేవేషన్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఇన్‌క్లూజివ్‌నెస్ అనే మూడు సూత్రాలు పాటించాలన్నారు.

## 21న ప్రత్యేక హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి - మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

హైదరాబాద్, ఆగష్టు 19: : స్వతంత్ర భారత వజ్రోత్సవాల ద్వి సప్తాహ వేడుల్లో భాగంగా ఈ నెల 21న చేపట్టిన ప్రత్యేక హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి పిలుపునిచ్చారు. సీఎం కేసీఆర్ ఆదేశానుసారం మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు భాగస్వాములవ్వాలని మంత్రి కోరారు. ప్రపంచంలో వినూత్నంగా చేపట్టిన హరితహారం కార్యక్రమం సత్ఫాలితాలనిస్తున్నది. రాష్ట్రంలో గ్రీనరీ 7.7శాతం పెరిగిందని, కోట్లాది మొక్కలు నాటిన ఫలితంగా పర్యావరణం కూడా పరిరక్షించబడి వర్షాలు సమయానుకూలంగా బాగా కురుస్తున్నాయని మంత్రి తెలిపారు.

ఈ నేపథ్యంలో స్వతంత్ర భారత వజ్రోత్సవాల ద్వి సప్తాహ వేడుకలు రావడం, ఈ అద్భుత అవకాశాన్ని తీసుకుని, ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి, వాటిని సంరక్షించాలని మంత్రి కోరారు. ఇందుకు తగ్గట్లుగా జిల్లా కలెక్టర్లు, హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ ఇతర శాఖల అధికారులు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, వారి వారి నియోజకవర్గాల్లో ఎంపీలు, ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజాప్రతినిధులను, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలను భాగస్వాములను చేయాలని మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి కోరారు.

## విద్యుత్ సంస్థలపై కేంద్ర పెత్తనం ఏంది?.. నిలదీసిన మంత్రి జగదీష్ రెడ్డి

హైదరాబాద్, ఆగష్టు 19: విద్యుత్ సంస్థలపై కేంద్ర ప్రభుత్వం పెత్తనం ఏమిటని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు. విద్యుత్ రంగం ఉమ్మడి జాబితాలోనిదని అయితే విద్యుత్ సంస్థలపై నిర్ణయం తీసుకునే అధికారం కేవలం రాష్ట్ర ప్రభుత్వంలోనిదేనని ఆయన స్పష్టం చేశారు. బహిరంగ విపణిలో తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న విద్యుత్ కొనుగోళ్లు, అమ్మకాలపై కేంద్ర ప్రభుత్వం నిషేధం విధించడంపై మంత్రి జగదీష్ రెడ్డి మండిపడ్డారు.

ఈ మేరకు మునుగోడు నియోజకవర్గ పరిధిలోని చండూరు పురపాలక సంఘం పరిధిలో శుక్రవారం సాయంత్రం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో విద్యుత్ కోతలు విదించాల్సి వస్తే దానికి ముమ్మాటికీ కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. విద్యుత్ కొనుగోలు, అమ్మకాలపై ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం కోర్టు నుండి స్పష్టమైన ఆదేశాలు పొందిందని, అయినా కోర్టు తీర్పును ఉల్లంఘించి కేంద్రం ఈ నిర్ణయం తీసుకుందని ఆయన విరుచుకుపడ్డారు.

తెలంగాణ రాష్ట్రాన్ని చీకట్లోకి నెట్టేందుకు కేంద్ర ప్రభుత్వాన్ని అడ్డు పెట్టుకుని బీజేపీ ఈ తరహా కుట్రలకు తెరలేపిందని ఆయన ఆరోపించారు. తద్వారా తెలంగాణ ప్రభుత్వం పేద, బడుగు, బలహీన, దళిత, గిరిజనులకు అందించే సబ్సిడీలు ఎత్తి వేయాలన్నదే బీజేపీ ఎజెండా అని ఆయన విమర్శించారు.

విద్యుత్ కొనుగోళ్లు అమ్మకాలు అన్నది పూర్తిగా ఆయా రాష్ట్రాల పరిధిలోనిదని, లేని అధికారంతో రాష్ట్రాలలో కేంద్రం జోక్యం చేసుకోవడం ఏందంటూ ఆయన విరుచుకుపడ్డారు.

కేంద్ర ప్రభుత్వం వాస్తవాలను కప్పిపుచ్చి బకాయిల పేరుతో రాష్ట్రాల హక్కులను హరించేందుకే ఈ నిర్ణయం తీసుకుందన్నారు. కేంద్రం చెప్పినట్లుగా తెలంగాణ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా బకాయి పడలేదని మంత్రి జగదీష్ రెడ్డి స్పష్టం చేశారు. అంతే కాకుండా ఇది పూర్తిగా డిస్కంలకు సప్లై దారులకు మధ్య కుదిరే ఒప్పందం మాత్రమేనని ఆయన తెలిపారు. వారిద్దరి మధ్య తగవులు సంభవిస్తే పరిష్కరించేందుకు ఈఆర్‌సీలు లేదంటే కోర్టులు ఉన్నాయన్నారు.

2014కు ముందు, తరువాత విద్యుత్ సరఫరా పరిస్థితి ఏమిటన్నది తెలంగాణా ప్రజలకు సుస్పష్టంగా తెలుసు అని ఆయన చెప్పారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల నుండే విద్యుత్ సరఫరాను మెరుగు పరచిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనని అన్నారు. అనతి కాలంలోనే వ్యవసాయ రంగానికి 24 గంటల ఉచిత నాణ్యమైన విద్యుత్‌ను అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కు దక్కిందన్నారు. జాతీయ స్థాయిలో ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మంచి పేరు రావడం ఇష్టం లేకనే రాజకీయ ప్రేరేపిత నిర్ణయం తీసుకుందన్నారు. యావత్ భారత దేశంలో 24 గంటల విద్యుత్ సరఫరా చేసే రాష్ట్రంగా తెలంగాణ ఖ్యాతి గడించినందునే కేంద్ర ప్రభుత్వం ఈ తరహా ఆటంకాలు కల్పిస్తుందన్నారు. మోడీ సొంత రాష్ట్రంలోనూ ఈ తరహా సరఫరా లేక పోవడంతో పాటు బీజేపీ పాలిత రాష్ట్రాలలో కరెంట్ కోతలు ఉండడడంతో విసిగిపోయిన ప్రజలు ఎక్కడ తిరుగుబాటు చేస్తారోనన్న అనుమానంతోటే ఇటువంటి దుశ్చర్యలకు కేంద్రం పాల్పడుతోందన్నారు. పైగా ముఖ్యమంత్రి కేసీఆర్ దార్శనికత తోటి అన్ని రంగాలకు 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తుండడంతో ప్రపంచ వ్యాప్తంగా పారిశ్రామిక వేత్తల చూపు తెలంగాణ వైపు మళ్లడం కుడా కేంద్ర ప్రభుత్వ దుగ్ధకు ఒక కారణంగా కనిపిస్తుందన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ అనాలోచిత చర్యతో రాష్ట్ర ప్రజల అభివృద్ధి కుంటు పడే ప్రమాదం ఉందని, అది అక్కడితో ఆగకుండా దేశాభివృద్ధికి నష్టం కలిగించే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి దేశద్రోహ పూరితమైన నిర్ణయం తీసుకున్న బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంపై న్యాయవరంగా పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు.

## తెలంగాణ రాష్ట్రం వచ్చాకే అన్నిరంగాల్లో హైదరాబాద్ అభివృద్ధి: మంత్రి తలసాని

హైదరాబాద్, ఆగష్టు 19: తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతనే హైదరాబాద్ మహానగరం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం తెలంగాణ భవన్ లో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత, ఎమ్మెల్సీ ప్రభాకర్ రావు, ఎమ్మెల్యేలు మాగంటి గోపీనాథ్, దానం నాగేందర్, కాలేరు వెంకటేష్, మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాస్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జిలతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలో మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఆధ్వర్యంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా రహదారుల అభివృద్ధి, లింక్ రోడ్ల నిర్మాణం, ఫుట్ పాత్ ల నిర్మాణం, ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి నూతనంగా ఫ్లై ఓవర్ లు, అండర్ పాస్ లను నిర్మించినట్లు చెప్పారు.

అంతేకాకుండా ప్రధాన కూడళ్ల వద్ద విద్యార్థులు, వృద్ధులు రోడ్లు దాటేందుకు పడుతున్న ఇబ్బందులను తొలగించేందుకు ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను కూడా నిర్మించిన విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులతో హైదరాబాద్ నగరం ప్రముఖ నగరాలలో ఒకటిగా నిలిచిందని అన్నారు. మరో వైపు దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలను తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు.

నగరంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందే విధంగా పర్యవేక్షించాలని ఆయన కోరారు. ఆసరా పెన్షన్ ల క్రింద ప్రభుత్వం ఇప్పటి వరకు 36 లక్షల మందికి ఆర్థిక సహాయం అందిస్తుండగా, నూతనంగా మరో 10 లక్షల మందికి ఈ నెల నుండి పెన్షన్ లు అందిస్తున్నట్లు మంత్రి చెప్పారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా రాష్ట్రంలో 15 రోజుల పాటు వజ్రోత్సవ వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహిస్తున్న విషయం అందరికి తెలిసిందే అన్నారు. దేశం అబ్బురపడే విధంగా వజ్రోత్సవ వేడుకలు కొనసాగుతున్నాయని, ఈ నెల22 వ తేదీన ఎల్బీ స్టేడియంలో నిర్వహించే ముగింపు ఉత్సవాలకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు జరుగుతున్నాయని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న టీఆర్ఎస్ ప్రభుత్వం వెంటే ప్రజలు ఉన్నారని, తమ ఇంటి పార్టీగా భావించి ఆదరిస్తున్నారని చెప్పారు. ఈ నెల 20 వ తేదీన మునుగోడులో జరిగే సభకు హాజరయ్యే ముఖ్యమంత్రికి వెయ్యి కార్లతో భారీ స్వాగతం పలకనున్నట్లు తెలిపారు.

## జువైనెల్ చట్టంలో లోపాలున్నాయి: మంత్రి కేటీఆర్

హైదరాబాద్, ఆగష్టు 19: జూబ్లీహిల్స్ రేప్ ఘటన నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వంపై ఇటీవల ఆన్‌లైన్‌లో ట్రోలింగ్ జరిగింది. ఈ నేపథ్యంలో మంత్రి కేటీఆర్ తన ట్విట్టర్ ద్వారా స్పందించారు. జూబ్లీహిల్స్ ఘటన కేసులో రేపిస్టులను శరవేగంగా అరెస్టు చేశామన్నారు. ఆ నిందితుల్ని జైలుకు కూడా పంపినట్లు మంత్రి తెలిపారు. అయితే 45 రోజుల తర్వాత హైకోర్టు ఆ రేపిస్టులకు బెయిల్ మంజూరీ చేసినట్లు మంత్రి కేటీఆర్ వెల్లడించారు. చట్టం ప్రకారం రేపిస్టులకు శిక్షపడే వరకు తమ ప్రభుత్వం పోరాడుతుందని ఆయన అన్నారు.

జూబ్లీహిల్స్ రేప్ ఘటనను తన ట్విట్టర్‌లో ప్రస్తావించిన మంత్రి కేటీఆర్.. జువైనెల్ చట్టం, ఐపీసీ, సీఆర్పీసీలోనూ లోపాలు ఉన్నట్లు వెల్లడించారు. అందుకే రేపిస్టులకు బెయిల్ ఇవ్వకుండా పకడ్బందీ చట్టాన్ని తయారు చేయాలని తాను డిమాండ్ చేస్తున్నట్లు మంత్రి కేటీఆర్ తన ట్వీట్‌లో తెలిపారు. రేప్ కేసులో దోషిగా తేలిన వ్యక్తి తుదిశ్వాస విడిచే వరకు జైలులో ఉండాలన్నారు. జీవిత ఖైదు శిక్షను నిజమైన రీతిలో అమలు చేయాలని మంత్రి తన ట్వీట్‌లో అభిప్రాయపడ్డారు.

## వచ్చే నెల బతుకమ్మ చీరల పంపిణీ.. సిద్ధమైన కోటి 10 లక్షల చీరలు

హైదరాబాద్, ఆగష్టు 19: రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ కానుకగా ఉచితంగా ఇస్తున్న కోటి చీరల పంపిణీకి అన్ని ఏర్పాట్లుపూర్తయ్యాయి. చీరలను వచ్చే నెల 17 నుంచి అన్ని గ్రామాల్లో, వార్డుల్లో లబ్ధిదారులకు అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ఏడాది పండుగ కోసం 1.10 కోట్ల చీరలను ఈ నెల 22 నుంచి జిల్లాలకు పంపేందుకు రాష్ట్ర చేనేత సహకార సంస్థ కసరత్తు ప్రారంభించింది. బతుకమ్మను పండుగను పురస్కరించుకుని చీరల పంపిణీని ప్రతి ఏటా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది. ఈ ఏడాది చీరల పంపిణీకిగాను రూ.333 కోట్లు కేటాయించింది. ఈ ఏడాది చీరలను వేగంగా పంపిణీ చేపట్టేందుకు జనవరిలోనే తయారీని ప్రారంభించింది. ప్రతి నెలా పది లక్షల చొప్పున ఇప్పటివరకు 90 లక్షల చీరలను తయారు చేశారు. మరో నాలుగురోజుల్లో 20 లక్షల చీరలు తయారు చేయనున్నాయి. సిరిసిల్లలోని 16 వేల మంది నేత కార్మికులకు చీరల తయారీ పనులను ప్రభుత్వం అప్పగించింది.

బతుకమ్మ చీరలను ఈసారి సరికొత్తగా 17 రంగులు, 17 డిజైన్లతో కలిపి మొత్తం 289 వర్ణాలతో రూపొందించారు. చీరలకు డాబీ అంచు ఉండటం ఈసారి ప్రత్యేకత అని అధికారులు చెబుతున్నారు. సిద్ధమైన చీరలను ఈ నెల నాలుగో వారం నుంచి జిల్లాలకు పంపనున్నారు. వచ్చే నెల 25 నుంచి బతుకమ్మ పండుగ ప్రారంభమవుతోంది. అంతకంటే నాలుగు రోజుల ముందే చీరలను పంపిణీని పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. గతంలో మాదిరిగానే 18 ఏళ్లు దాటిన నిరుపేద మహిళలకు వీటిని పంపిణీ చేయనున్నారు. ఆయా ప్రాంతాల్లో స్థానిక ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా చీరల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని అధికారులు పేర్కొంటున్నారు. దీంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా గ్రామాలు, పురపాలక వార్డులు, నగరపాలక డివిజన్ల వారిగా రేషన్ షాపులకు సమీపంలో మొత్తం 15012 పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేస్తారు. గ్రామాల్లో రేషన్ డీలరు, పంచాయతీ కార్యదర్శి, మహిళా సంఘం ప్రతినిధులతో కూడిన కమిటీలు, నగరాలు, పట్టణాల్లో రేషన్ డీలరు, పురపాలక బిల్ కలెక్టర్, మహిళా సంఘం ప్రతినిధులతో కూడిన కమిటీల ఆధ్వర్యంలో చీరలు పంపిణీ కానున్నాయి. గత సంవత్సరం వరంగల్ జిల్లాలోని టెస్కో గోదాములో అగ్ని ప్రమాదం జరిగింది. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ముందుజాగ్రత్తగా అన్ని గోదాముల్లో ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించింది. మండలస్థాయి గోదాముల్లోనూ జాగ్రత్తగా ఉండాలని ప్రభుత్వం అధికారులను ఇప్పటికే అప్రమత్తం చేసింది.

## నారాయణ కాలేజీకి ప్రభుత్వం షోకాజ్ నోటీస్

హైదరాబాద్, ఆగష్టు 19: బాగ్ అంబర్‌పేటలోని నారాయణ జూనియర్ కాలేజీకి తెలంగాణ ప్రభుత్వం షోకాజ్ నోటీసు జారీ చేసింది. ఇవాళ ఉదయం జరిగిన ఘటనపై వివరణ ఇవ్వాలని ఆదేశించింది. కాలేజీ ప్రాంగణంలో అనవసర ఘటన ఎందుకు జరిగిందో చెప్పాలని ప్రభుత్వం నోటీసులో పేర్కొంది.

ఇవాళ ఉదయం టీసీ కోసం సాయి నారాయణ అనే విద్యార్థి నారాయణ జూనియర్ కాలేజీకి వచ్చిన విషయం తెలిసిందే. అయితే సదరు విద్యార్థి పెట్రోల్ పోసుకొని, ప్రిన్సిపాల్‌ను భయపెట్టించాడు. కృష్ణాష్టమి సందర్భంగా అక్కడ దీపం వెలిగించి ఉంది. దీంతో మంటలు అంటుకున్నాయి. ఈ ప్రమాదంలో విద్యార్థితో పాటు ప్రిన్సిపాల్‌కు, మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ముగ్గురు డీఆర్డీవో అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

## వజ్రోత్సవ ముగింపు వేడుకల ఏర్పాట్లు పరిశీలించిన సీఎస్ సోమేశ్ కుమార్

హైదరాబాద్, ఆగష్టు 19: భారత స్వతంత్ర వజ్రోత్సవాల ముగింపు వేడుకలు నిర్వహించే ఎల్బీ స్టేడియంలో ఏర్పాట్లను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్ పరిశీలించారు.

ఈనెల 22వ తేదీన మధ్యాహ్నం 3 గంటల నుండి ప్రారంభమయ్యే ఈ ముగింపు ఉత్సవాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రితోపాటు మంత్రులు పాల్గొనేందుకు ప్రత్యేక వేదిక, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు మరో వేదికలు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు.

ఈ ముగింపు వేడుకల్లో శంకర్ మహదేవన్, శివమణి లాంటి ప్రముఖుల సంగీత విభావరి ఉంటుందని,దాదాపు 25 వేలమందికి పైగా ఈ వేడుకల్లో పాల్గొంటారని చెప్పారు.

ఈ పరిశీలన సమయంలో సీఎస్‌తోపాటు అడిషనల్ డీజీ జితేందర్, జీఏడీ కార్యదర్శి శేషాద్రి, పంచాయతీ రాజ్ శాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, అడిషనల్ పోలీస్ కమిషనర్ శర్వానంద్ , డీసీపీ(ట్రాఫిక్ రంగనాథ్, జీహెచ్ ఎంసీ కమిషనర్ లోకేష్ కుమార్, హైదరాబాద్ కలెక్టర్ అమయ్ కుమార్, ఆర్ అండ్ బి ఇంజనీర్ ఇన్ ఛీఫ్ గణపతి రెడ్డి, టీఎస్ఐసీసీ ఎండీ నరసింహారెడ్డి, సమాచార శాఖ డైరెక్టర్ బి. రాజమౌళి తదితరులు ఉన్నారు.

## సర్టిఫికెట్లు ఇవ్వాల్సిందే.. జూనియర్ కాలేజీలకు ఇంటర్ బోర్డు ఆదేశం

హైదరాబాద్, ఆగష్టు 19: రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రయివేటు జూనియర్ కాలేజీలకు ఇంటర్మీడియట్ బోర్డు కీలక ఆదేశాలు జారీ చేసింది. విద్యార్థుల సర్టిఫికెట్లు ఆపవద్దని కాలేజీలను ఇంటర్ బోర్డు ఆదేశించింది. నారాయణ కాలేజీ ఘటన నేపథ్యంలో ఇంటర్ బోర్డు ఈ ఆదేశాలను జారీ చేసింది.

కోర్సు పూర్తయిన వారికి సర్టిఫికెట్లు ఇవ్వాల్సిందేనని ఇంటర్ బోర్డు కార్యదర్శి ఉమర్ జలీల్ స్పష్టం చేశారు. ఏ కారణంతోనూ విద్యార్థుల సర్టిఫికెట్లు ఆపొద్దని చెప్పారు. సర్టిఫికెట్లు ఇవ్వకపోతే డీఐఈవో లేదా ఇంటర్ బోర్డుకు ఫిర్యాదు చేయాలని విద్యార్థులకు సూచించారు. ప్రయివేటు కాలేజీలను తనిఖీలు చేయాలని జిల్లా అధికారులను ఆదేశించారు. సర్టిఫికెట్లు ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్న కాలేజీలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఉమర్ జలీల్ హెచ్చరించారు.

## బిల్కిస్ బానో దోషుల విడుదలలో జోక్యం చేసుకోండి: సీజేఐకు ఎమ్మెల్సీ కవిత లేఖ

హైదరాబాద్, ఆగష్టు 19: ఆగస్టు 19: బిల్కిస్ బానో అత్యాచార కేసులో 11 మంది దోషులను గుజరాత్ ప్రభుత్వం విడుదల చేసిన వ్యవహారంలో జోక్యం చేసుకోవాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణకు టీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విజ్ఞప్తి చేశారు. '2002 నాటి బిల్కిస్ బానో అత్యాచారం కేసులో 11 మంది దోషులను విడుదల చేసిన విషయంలో బాధాతప్త హృదయంతో మీకు ఈ లేఖ రాస్తున్నాను.

సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రూపొందించిన 1992 విధానం ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం సవరించిన విధానం ప్రకారం వారిని రిమిషన్‌కి అనర్హులుగా ప్రకటించవచ్చు. రేప్ వంటి నేరాలు మన సామాజిక స్పృహను కుదిపేస్తాయి. శిక్ష పడిన రేపిస్టులు స్వతంత్ర దినోత్సవం నాడు బయటికి రావడంతో ప్రతీ పౌరుడుకు వెన్నులో వణుకు పుడుతోంది' అని పేర్కొన్నారు.

ఈ కేసును సీబీఐ దర్యాప్తు చేసిందని, సీబీఐ ప్రత్యేక కోర్టు వారికి శిక్ష విధించిందని గుర్తు చేశారు. సీబీఐ దర్యాప్తు చేసిన కేసుల్లో దోషుల శిక్షను తగ్గించడం లేదా విడుదల చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి లేదని, అలాంటి కేసుల్లో కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదించాలని సీఆర్పీసీ సెక్షన్ 435(1)(ఏ) చెబుతుందని ప్రస్తావించారు. ఈ కేసులో 11 మంది దోషుల విడుదలకు కేంద్ర ప్రభుత్వంతో గుజరాత్ ప్రభుత్వం సంప్రదింపులు జరిపిందో లేదో స్పష్టత లేదని తెలిపారు.

క్రిమినల్ అప్పీల్ నెంబరు 490-491/2011 కేసులో 2012 నవంబరు 20న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు 1992 నాటి విధానం స్థానంలో 2014లో సవరించిన రిమిషన్ విధానం వచ్చింది. ప్రభుత్వాలు రిమిషన్ అధికారాలను ఏకపక్షంగా ఉపయోగించవద్దని, స్వాభావిక ప్రక్రియ, వాస్తవిక దృష్టితో రిమిషన్ అధికారాలను ఉపయోగించాలని సుప్రీంకోర్టు తన తీర్పులో స్పష్టం చేసిందని పేర్కొన్నారు. 11 మంది దోషులను విడుదల చేస్తూ తీసుకున్న నిర్ణయంలో తగిన ప్రక్రియ, వాస్తవిక దృష్టిని పరిగణలోకి తీసుకున్నారో లేదో స్పష్టత లేదని తెలిపారు.

'ఈ క్రూరమైన నేరం జరిగినప్పుడు బిల్కీస్ బానో వయస్సు 21 సంవత్సరాలు కాగా ఆమె ఐదు నెలల గర్భిణీ. రేపిస్టులు బయటకు రావడాన్ని , ఈ పూలదండలు వేసి స్వాగతం చెప్పడాన్ని చూసి బానో మనసు ముక్కలయ్యి ఉంటుంది. కాబట్టి ఈ వ్యవహారంలో జోక్యం చేసుకొని దోషుల విడుదల నిర్ణయాన్ని వెనక్కి తీసుకునేలా చర్యలు చేపట్టి చట్టాలపై విశ్వాసాన్ని, మానవత్వాన్ని కాపాడాలని సుప్రీంకోర్టుకు అభ్యర్థిస్తున్నాను' అని కవిత విజ్ఞప్తి చేశారు.

## కృష్ణ భగవానుడు అవతరించిన పర్వదినం శ్రీకృష్ణాష్టమి: మంత్రి హరీశ్ రావు

హైదరాబాద్, ఆగష్టు 19:రాష్ట్ర ప్రజలకు మంత్రి హరీశ్ రావు శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. కృష్ణ భగవానుడు అవతరించిన పర్వదినం శ్రీ కృష్ణాష్టమి అని చెప్పారు. అందరి జీవితాల్లో అడ్డంకులు తొలగించి సుఖ సంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. ఈమేరకు మంత్రి హరీశ్ రావు ట్వీట్ చేశారు.


చరిత్రలో నేటినిజం

నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం

శ్లో॥ భద్రాణాం పంచశీతి కాంబాయుడు
జ్ఞానము సుమీర్చుమెన్న సద్గుణ మూర్తి-సి.
ఆనందాశ్రమ మును-శ
సానందాశ్రమ మును చు సంసేవింతుమ్॥

(ఆగష్టు 20 రచయిత్రి సీ. ఆనందాశ్రమం పుట్టినరోజు...)

-రాధశ్రీ

సెల్:9494481210

నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం

# దోమ కాటుతో సీజనల్ వ్యాధులు

## (20 ఆగష్టు "ప్రపంచ దోమల నివారణ దినం" సందర్భంగా)

ఇండియాలో కరోనా అలలు దాదాపు ముగిసిన వేళ, నేడు మలేరియా, డెంగ్యూ లాంటి పలు సీజనల్ వ్యాధులు గ్రామీణ ప్రాంతాల్లో అధికంగా నమోదు అవుతున్నాయి. 139 కోట్ల జనాభా కలిగిన భారతదేశాన్ని పేదరికం, నిరక్షరాస్యత, నిరుద్యోగం, ఆరోగ్య సమస్యలు అనేక ఏండ్లుగా వెంటాడుతున్నాయి. జనాభా పెరుగుదలతో పేదరికం అధికమవుతూ ఆరోగ్య సమస్యలకు దారి తీస్తున్నాయి. అవిద్య కారణంగా వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత లోపించడంతో పలు వ్యాధులు వ్యాపిస్తున్నాయి. వానాకాలంలో తొలకరి జల్లులతో పాటు దోమలు, ఈగలు లాంటి రోగకారక జీవులతో అంటువ్యాధులు ప్రబలుతున్నాయి. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు తీవ్రంగా ప్రబలడం సర్వ సాధారణమని వైద్యాధికారులు వెల్లడిస్తారు. వానాకాలంలో మురికి నీటి నిల్వలతో దోమలు, లార్వాలు పెరగడంతో పాటు దోమ కాటు బారిన పడే జనుల అధికమవుతారు. దోమ కాటుతో సంక్రమించే ప్రాణాంతక వ్యాధుల్లో మలేరియా అతి ముఖ్యమైనది. మలేరియా వ్యాధి బారిన పడుతున్న పేద ప్రజలు అధిక శాతం ప్రాణాలు కోల్పోతున్నారు. ఇలాంటి ప్రమాదకర మలేరియా వ్యాధి పట్ల అవగాహన పెంచుకుందాం.

**రొనాల్డ్ రోస్ పరిశోధనలు:**

20 ఆగష్టు 1897న నోబెల్ బహుమతి (1902) గ్రహీత 'సర్ రొనాల్డ్ రోస్' చేసిన ఆవిష్కరణ ప్రకారం ఆడ అనాఫిలిస్ దోమ కాటుతో మలేరియా వ్యాధి సంక్రమిస్తుందనే అతి ప్రధానమైన పరిశోధనా ఫలితాలను వివరించారు. మలేరియా వ్యాధి దోమకాటుతో సోకుతుందనే ప్రధాన ఆవిష్కరణను వివరించిన రోనాల్డ్ రోస్ ప్రకటన చేసిన రోజుకు గుర్తుగా ప్రతి ఏట 20 ఆగష్టున 'ప్రపంచ నివారణ దినం (వరల్డ్ మలేరియా డే)' పాటించుట ఆనవాయితీగా మారింది. ప్రపంచ నివారణ దినం-2021 నినాదంగా 'దోమ కాటుపై విలక్షణ పరిశోధనలతో నష్ట నివారణ ద్వారా ప్రాణాలు కాపాడడం' అనే అంశాన్ని తీసుకున్నారు.

**దోమ కాటుతో సోకే వ్యాధులు:**

దోమ కాటుతో ప్రాణాంతక మలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా, ఫైలేరియాసిస్, యెల్లో ఫివర్, జీకా లాంటి వ్యాధులు సోకుతాయి. ఈగలతో సంక్రమించే వ్యాధుల్లో డిసెంట్రీ, డయేరియా, టైఫాయిడ్, కలరా, హెల్మెంథిస్ లాంటివి అంటుకుంటాయి. పూర్తిగా, సమర్థవంతంగా నివారించగల, వైద్యంతో సులభంగా నయం చేయగల మలేరియా రోగంతో ప్రతి ఏటా మిలియన్ల ప్రజలు బాధపడుతున్నారు . ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏట 219 మిలియన్ల మలేరియా కేసులు, కనీసం 4 లక్షల మలేరియా కారణ మరణాలు నమోదు అవుతున్నాయి.

**మలేరియా వ్యాధి ప్రబలడం:**

దోమకాటుతో సంక్రమించే మలేరియా వ్యాధి ఓ ప్రపంచ తీవ్ర ప్రాణాంతక సమస్యగా గుర్తించబడింది. ప్రపంచ మలేరియా కేసుల్లో సబ్-సహారా ఆఫ్రికా దేశాల్లో మలేరియా కారణ మరణాలు (ముఖ్యంగా పిల్లలు, మహిళలు) 90 శాతం వరకు నమోదు అవుతున్నాయి. దోమకాటుతో వ్యాప్తి చెందగల మలేరియా వ్యాప్తికి వర్షాలు, నిలువ నీరు, వాతావరణ ఉష్ణోగ్రత, గాలిలో తేమ, అపరిశుభ్ర పరిసరాలు లాంటి కారణాలను చెప్పవచ్చు. మలేరియా సోకిన వ్యక్తిని కాటు వేసిన దోమలు తిరిగి ఆరోగ్యవంతులను కాటు వేయడంతో మలేరియా వ్యాధి ఆరోగ్యవంతులకు సంక్రమిస్తుంది. ఏకకణజీవి ప్లాస్మోడియం పరాన్నజీవి సోకిన వ్యక్తులకు మలేరియా రోగం వస్తుంది.

**మలేరియా వ్యాధి లక్షణాలు:**

మలేరియా సోకిన వ్యక్తులకు తలనొప్పి, చలిజ్వరం, కండరాల నొప్పి, శరీర నోప్పులు, సోమరితనం, నిస్సత్తువ లాంటి రోగ లక్షణాలు కనిపిస్తాయి. గర్భిణి స్త్రీలకు, గర్భంలోని శిశువు ఎదుగుదలకు మలేరియా అతి ప్రమాదకరమని తెలుసుకోవాలి. ఐదురకాల మలేరియా పరాన్నజీవుల్లో ప్లాస్మోడియం ఫాల్సిఫరమ్ పరాన్నజీవితో సంక్రమించే మలేరియా అత్యంత ప్రమాదకరమైనది. రోగి నుండి మరో ఆరోగ్యవంతుడికి నేరుగా మలేరియా సోకదు, కాని దోమకాటుతో మాత్రమే రోగం సోకుతుంది. సకాలంలో చికిత్స అందని యెడల వ్యాధి తీవ్రమై రక్తహీనత, జాండిస్, మెంటల్ కన్ఫ్యూజన్, కిడ్నీ ఫెయిల్యూర్, కోమాతో పాటు చివరకు మరణం కూడా కలగవచ్చు. రక్తంలో చేరిన పరాన్నజీవి కాలేయం, ఎర్ర రక్తకణాలను ప్రభావితం చేస్తుంది. మలేరియా సోకిన వ్యక్తికి సరైన వైద్యం సకాలంలో అందనియెడల ప్రాణం పోవడం ఖాయమని తెలుసుకోవాలి. మలేరియా పరాన్నజీవి శరీరంలోకి ప్రవేశించిన 7-18 రోజుల్లో రోగలక్షణాలు కనిపిస్తాయి. సకాలంలో చికిత్స లభించని కేసుల్లో దీర్ఘకాలిక రోగాలు కలుగవచ్చని కూడా గమనించారు.

**మలేరియా వ్యాధి నిర్ధారణ:**

మలేరియా నిర్ధారణ పరీక్షగా రక్తంలో మలేరియా పరాన్నజీవి ఉనికిని తెలుసుకొనే 'మలేరియా రాపిడ్ డయగ్నాస్టిక్ టెస్ట్' నిర్వహిస్తారు. మలేరియా వ్యాధి నిర్ధారణ అయిన తరువాత నయం చేయడానికి సమర్థవంతమైన ఆంటీ-మలేరియా ఔషధాలు ఇవ్వబడతాయి. విచక్షణ మరిచి మలేరియా ఔషధాలను వాడితే దుష్ప్రభావాలు అతి తీవ్రంగా ఉంటుంది. 2018లో మలేరియాకు ఆర్‌టియస్,యస్ టీకాలు అందుబాటులోకి వచ్చాయి. ఈ టీకాలను మలేరియా అధికంగా వ్యాపిస్తున్న ప్రాంతాల్లో శిశువులకు, పిల్లలకు అందిస్తారు.

**మలేరియా నివారణ మార్గాలు:**

మలేరియా కారణ దోమల నివారణకు పరిసరాల పరిశుభ్రత, మురుగు నీరు నిలువ లేకుండా చూడడం, శరీర అవయవాలను పూర్తిగా కప్పుకునేలా దుస్తువులు ధరించడం, దోమ తెరలు వాడడం, దోమలను తరిమే ఆధునిక/సహజ మస్కిటో రిపెలెంట్స్ వాడడం, రోగ లక్షణాలను గమనించడం, సత్వరమే చికిత్స చేయించుకోవడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం లాంటి చర్యలు చేపట్టాలి. పలు వ్యాధుల నివారణకు కారణాలుగా సురక్షిత నీరు వాడడం, పరిసరాల/వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, అంటువ్యాధుల అవగాహనతో జాగ్రత్తగా ఉండడం లాంటి చర్యలు తీసుకోవాలి. దోమలు, లార్వాలను నివారించడం, దోమకాటుకు గురికా కుండా జాగ్రత్త పడడం, సకాలంలో చికిత్స తీసుకోవడం లాంటి చర్యలతో మలేరియా వ్యాధిగ్రస్తులో కనిపించని (జీరో మలేరియా) ప్రపంచాన్ని నిర్మించుకుందాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

## 31 ఆగస్టు వరకు స్వచ్ఛత పఖ్వాడాను నిర్వహిస్తున్న ఎంసిఎ

న్యూఢిల్లీ, ఆగష్టు 19: క్యాబినెట్ సెక్రటేరియేట్, తాగునీరు, పారిశుద్ధ్య విభాగం ఆదేశాల మేరకు కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంసిఎ) లో 16 నుంచి 31 ఆగస్టు 2022 వరకు స్వచ్ఛత పఖ్వాడాను నిర్వహిస్తున్నారు.

కార్యక్రమంలో భాగంగా ఎంసిఎలో స్వచ్ఛతా ప్రతిజ్ఞను నిర్వహించింది. కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి ఈ ప్రతిజ్ఞను చేయించారు. అంతేకాకుండా, పఖ్వాడాలో భాగంగా, ఈ కాలంలో మంత్రిత్వ శాఖలో - ఫర్నిచర్, పాత ఫైళ్ళను సమీక్షించి, పనికిరాని వాటిని, వస్తువులను విసర్జించడం, స్వచ్ఛత పై వెబినార్, స్వచ్ఛత పై వ్యాసరచన పోటీ సహా పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

పలు చట్టబద్ధమైన అథారిటీలు, మంత్రిత్వ శాఖ పరిధిలోని అనుబంధ కార్యాలయాలు, డైరెక్టర్ జనరల్ ఆఫ్ కార్పొరేట్ ఎఫైర్స్ కింద ఉండే క్షేత్రస్థాయి కార్యాలయాలు అన్నీ కూడా ఈ కాలంలో వివిధ కార్యకలాపాలను చేపడుతున్నాయి.

## ఘనంగా ఫ్రీడమ్ కప్ ముగింపు ఉత్సవాలు

ఖమ్మం, ఆగష్టు 19: (నేటినిజం ప్రతినిధి): జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్, కమిషనర్ ఆఫ్ పోలీస్ విష్ణు యస్.వారియర్ ల ఆధ్వర్యంలో గత వారం రోజులుగా ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియం లో నిర్వహిస్తున్న ఫ్రీడమ్ కప్పు ముగింపు ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.

క్రీడల ఉత్సవాల్లో పాలుపంచుకున్న జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్, సి పి విష్ణు యస్.వారియర్, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, అడిషనల్ కలెక్టర్ లు ఎన్.మధుసూధన్, స్నేహాలత మెగిలి, నగర మేయర్ పూనుకొల్లు నీరజ, తెరాస నాయకులు కమర్తపు మురళి, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు షేక్. అప్జల్ హాసన్, కార్యదర్శి ఆర్. వి. ఎస్. సాగర్, క్రికెట్, వాలీబాల్, షటిల్, టగ్ ఆఫ్ వార్ క్రీడలలో పాల్గొన్నారు. గత వారం రోజులుగా జరుగుతున్న ఈ క్రీడల పోటీలలో 800 ల మంది ఉద్యోగులు పాల్గొనడం జరిగింది. అగ్రికల్చర్ మార్కెటింగ్ శాఖ ఉద్యోగులు క్రీడలలో పలు విభాగాలలో తమ సత్తా చాటారు.

టీఎన్జీవోస్ యూనియన్ తరపున జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అప్జల్ హాసన్, సాగర్ లు క్రీడలలో గెలుపొందిన విజేతలకు మెమోంటో లను స్పాన్సర్ చేశారు. క్రీడలలో పాల్గొన్న ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపినారు.

బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్, కమిషనర్ అఫ్ పోలీస్ విష్ణు ఎస్ వారియర్, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, అడిషనల్ కలెక్టర్ లు ఎన్. మధుసూధన్, స్నేహాలత మెగిలి, డీఎస్డిఓ పరంధామ రెడ్డి, టిఎన్ జిఓస్ జిల్లా అధ్యక్షులు అప్జల్ హాసన్ లు క్రీడలలో గెలుపొందిన ఉద్యోగులకు బహుమతి ప్రధానం చేశారు. కార్యక్రమం లో జిల్లా అధికారులు టిఎన్జివో నాయకులు ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కొల్హాపూర్ విమానాశ్రయంలో అంతర్జాతీయ సౌకర్యాలతో మరింత సామర్థ్యం గల నూతన టెర్మినల్ బిల్డింగ్ నిర్మాణం

న్యూఢిల్లీ, ఆగష్టు 19: కొల్హాపూర్ విమానాశ్రయం నుంచి రాకపోకలు సాగిస్తున్న సంఖ్య గణనీయంగా పెరగడంతో విమానాశ్రయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ఎయిర్ పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ప్రణాళిక రూపొందించి అమలు చేస్తున్నది. మరింత ఎక్కువ సంఖ్యలో ప్రయాణికులు రాకపోకలు సాగించేందుకు వీలుగా విమానాశ్రయంలో అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయి. అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా నూతనంగా టెర్మినల్ బిల్డింగ్ నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న రన్ వే ని పటిష్టం చేసి పొడవు పెంచుతున్నారు. ఎప్రాన్, ఐసోలేషన్ బే లను నిర్మిస్తున్నారు.

ఉడాన్ పథకం కింద ఆర్సీఎస్ సేవలు ప్రారంభించేందుకు కొల్హాపూర్ విమానాశ్రయం ఎంపిక అయ్యింది. ప్రస్తుతం కొల్హాపూర్ నుంచి హైదరాబాద్, బెంగళూరు, ముంబై, తిరుపతి కి విమాన సర్వీసులు నడుస్తున్నాయి. రోజంతా విమాన సర్వీసులను నిర్వహించేందుకు వీలుగా ఇటీవల విమానాశ్రయం ఏరోడ్రోమ్ లైసెన్స్ స్థాయి పెంచబడింది.

4000 చదరపు మీటర్ల విస్తీర్ణంలో కొత్త టెర్మినల్ భవనాన్ని నిర్మిస్తున్నారు. రద్దీ ఎక్కువగా ఉండే సమయంలో గంటకు 300 మంది ప్రయాణికులకు అవసరమైన సేవలు అందించేందుకు వీలుగా దీనిని నిర్మిస్తున్నారు. ఆధునిక సౌకర్యాలతో 10 చెక్-ఇన్ కౌంటర్లు దీనిలో ఏర్పాటవుతాయి. ఇంధనాన్ని ఆదా చేసేందుకు నాలుగు నక్షత్రాల రేటింగ్ తో ఉఖీఎఉం విద్యుత్ ఉపకరణాలు భవనంలో ఏర్పాటు అవుతాయి. స్థానిక సంస్కృతి, వారసత్వ సంపదకు అద్దం పట్టే విధంగా భవనాన్ని కళాత్మకంగా తీర్చి దిద్దడం జరుగుతుంది. మహారాజా ప్యాలెస్, భవాని మండపం, కొల్హాపూర్ పనహాల కోట లాంటి వారసత్వ సంపద తరహాలో భవనం ప్రవేశ ద్వారాల రూపకల్పన జరుగుతుంది.

ఇప్పటికే 60% అభివృద్ధి పనుల నిర్మాణం పూర్తయింది. 2023 మార్చి 31 నాటికి మొత్తం నిర్మాణం పూర్తవుతుందని అంటున్నారు. సౌకర్యాలను కల్పించే పనులు పూర్తయ్యాయి. వీటితో పాటు విమానాశ్రయంలో భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని కొత్తగా ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ టవర్ నిర్మాణం జరుగుతోంది. 110 కార్లు, 10 బస్సులను నిలిపేందుకు వీలుగా పార్కింగ్ సౌకర్యాలను కల్పిస్తున్నారు.

పంచగంగ నది ఒడ్డున కొల్హాపూర్ నగరం ఉంది. సహ్యాద్రి పర్వతాలు మధ్య ఉన్న కొల్హాపూర్ లో చరిత్ర ప్రసిద్ధి కలిగిన కోటలు, దేవాలయాలు, కొల్హాపూర్ రాజవంశీయులు భవనాలు ఉన్నాయి. మహారాష్ట్రలో వ్యవసాయ రంగంలో అభివృద్ధి సాధించిన ప్రాంతాలలో కొల్హాపూర్ ఒకటి, ఇంజనీరింగ్ ఉత్పత్తులు, పంచదార, వస్త్రాలు ఇక్కడ ఎక్కువగా ఉత్పత్తి అవుతున్నాయి.

ప్రపంచ స్థాయి సౌకర్యాలతో అభివృద్ధి చెందుతున్న విమానాశ్రయంతో కొల్హాపూర్ ప్రాంతంలో పర్యాటక రంగం మరింత అభివృద్ధి చెందుతుంది. దీనివల్ల మరికొన్ని రవాణా సౌకర్యం కలగడంతో పాటు స్థానికులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి. స్థానిక ప్రజలకు విద్య, వైద్య సౌకర్యాలు మరింత ఎక్కువగా అందుబాటులోకి వస్తాయి.

# బొగ్గు రంగం పనితీరు అద్భుతంగా ఉంది - కేంద్ర మంత్రి శ్రీ ప్రహ్లాద్ జోషి

న్యూఢిల్లీ, ఆగష్టు 19: కోవిడ్-19 మహమ్మారి వల్ల ఒడిదుడుకులు మరియు ఇబ్బందులు ఎదురైనప్పటికీ భారత ఆర్థిక వ్యవస్థ ముందుకు సాగుతున్నదని కేంద్ర బొగ్గు, గనులు మరియు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ ప్రహ్లాద్ జోషి అన్నారు. ఈరోజు ఇక్కడ 2021-22 సంవత్సరానికి బొగ్గు మంత్రి అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో శ్రీ జోషి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన శ్రీ జోషి భారతదేశ ఇంధన భద్రతను కల్పించే అంశంలో బొగ్గు రంగం కీలక పాత్ర పోషిస్తున్నదని అన్నారు. . బొగ్గు ఉత్పత్తిని పెంచేందుకు సిఐఎల్ మరియు దాని అనుబంధ సంస్థలు మౌలిక సదుపాయాల అభివృద్ధి, రవాణా మరియు కొత్త సాంకేతికత అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని పెట్టాలని శ్రీ జోషి కోరారు. ఈ కార్యక్రమానికి బొగ్గు కార్యదర్శి డాక్టర్ అనిల్ కుమార్ జైన్, కోల్ ఇండియా లిమిటెడ్ చైర్మన్ శ్రీ ప్రమోద్ అగర్వాల్ మరియు మంత్రిత్వ శాఖ మరియు కోల్ ఇండియా అనుబంధ సంస్థలకు చెందిన ఇతర సీనియర్ అధికారులు హాజరయ్యారు.

కోల్ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో పనిచేస్తూ బొగ్గు ఉత్పత్తిలో అత్యుత్తమ పనితీరు కనబరిచిన సంస్థలను గుర్తించి గౌరవించాలన్నలక్ష్యంతో గత ఏడాది నుంచి ఈ అవార్డులను అందజేయడం జరుగుతోంది. సంస్థలు ఒకదానికొకటి పోటీ పడి అభివృద్ధి సాధించేందుకు అవసరమైన అనుకూలమైన మరియు పోటీతత్వ స్ఫూర్తిని కల్పించడం కూడా లక్ష్యంగా అవార్డులు అందిస్తున్నారు.

గత సంవత్సరం భద్రతకు ఉత్పత్తి ఉత్పాదకత; స్థిరత్వం. పరిధి విస్తరణ తరగతుల్లో అవార్డులను అందజేయడం జరిగింది. ఈ ఏడాది వీటితో పాటు నాణ్యత మరియు ఈ ఆర్ పి అమలులో రెండు కొత్త అదనపు అవార్డులు అందజేయడం జరిగింది. ఉత్తమ పనితీరును కనబరిచిన ప్రాంతాల జనరల్ మేనేజర్‌లు కూడా ఈ సంవత్సరం నాలుగు ఉపవర్గాలలో గుర్తింపు పొంది అవార్డుకు ఎంపికయ్యారు.

ఐదు విభాగాల్లో లభించిన అవార్డుల్లో భద్రత, ఉత్పత్తి ఉత్పాదకత మరియు నాణ్యత విభాగాల్లో మహానది కోల్ ఫీల్డ్స్ లిమిటెడ్ (ఓఅఒ) మొదటి బహుమతి కైవసం చేసుకుంది. సస్టైనబిలిటీ విభాగంలో వెస్ట్రన్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్ (డబ్ల్యుసిఎల్) మొదటి బహుమతిని పొందగా, ఇఆర్‌పి అమలులో నార్తర్న్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్ (ఎన్‌సిఎల్) మొదటి బహుమతిని కైవసం చేసుకుంది.

ఈ సంవత్సరం కూడా ఉత్తమ పనితీరును కొనసాగిస్తూ కోల్ ఇండియా లిమిటెడ్ ఇప్పటివరకు (11 ఆగస్టు, 2022 వరకు) 224 మిలియన్ టన్నుల (ఎంటీ ) బొగ్గు ఉత్పత్తి చేసింది. బొగ్గు ఉత్పత్తిలో గతంలో లేనివిధంగా 24% వృద్ధిని సాధించింది . 10.4% వృద్ధితో 251 ఓల మొత్తం ఆఫ్‌టేక్ కంపెనీ పనితీరులో మరో అంశం.

అలాగే, మహమ్మారి అనంతర ఆర్థిక వృద్ధిని దేశం పునరుజ్జీవింప చేస్తున్న తరుణంలో, కోల్ ఇండియా మూలధన వ్యయం ఆర్థిక సంవత్సరం '22 లో గతంలో ఎన్నడూ లేనివిధంగా 15,400 కోట్ల రూపాయల గరిష్ట స్థాయికు చేరుకుంది, వరుసగా రెండవ సంవత్సరం కూడా మించి ఉత్పత్తి జరిగింది.

# ములుగు జిల్లాసోషల్ వెల్ఫేర్ గురుకులకు నూతన భావన నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలి

ములుగు , ఆగష్టు 19: (నేటినిజం ప్రతినిధి): ములుగు నియోజక వర్గ అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలి

రోడ్లు రవాణా సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు

సోషల్ వెల్ఫేర్ సెక్రటరీ రోనాల్డ్ రాస్ ఐఏఎస్ గారిని మరియు ట్రైబల్ వెల్ఫేర్ కమిషనర్ క్రిస్టినా ఐఏఎస్ గారిని కలిసిన ములుగు ఎమ్మెల్యే సీతక్క గారు

ఈ రోజు హైదరాబాద్ లో సోషల్ వెల్ఫేర్ సెక్రటరీ మరియు ట్రైబల్ వెల్ఫేర్ కమిషనర్ గారులను కలిసిన ములుగు ఎమ్మెల్యే సీతక్క గారు

ఈ సందర్భంగా మాట్లాడుతూ ములుగు నియోజక వర్గం లోని గురుకుల పాఠశాలలో అడ్మిషన్లు ఇంకా కొంత మంది పేదవారికి ఇవ్వాలనీ అదే విధంగా నూతన గురుకులాల భావనలకు నిధులు మంజూరు చేయాలని రోనాల్డ్ రాస్ ఐఏఎస్ గారిని కోరడం జరిగింది

అదే విధంగా ములుగు నియోజక వర్గం వెనుకబడిన ప్రాంతం అని రోడ్లు రవాణా సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు కావున ట్రైబల్ వెల్ఫేర్ కమిషనర్ గారు ములుగు ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేసి అభివృద్ధికి సహకరించాలని క్రిస్టినా ఐఏఎస్ గారిని కోరడం జరిగింది

## వరద ముంపులోనే అంబేద్కర్ కోనసీమ జిల్లా

అమరావతి, ఆగష్టు 19: ఏపీలోని అంబేద్కర్ కోనసీమ జిల్లా ఇంకా వరద ముంపులోనే ఉంది. రాజోలు దీవిలో వరద ఉధృతి కొనసాగుతోంది. టేకిశెట్టిపాలెం, అప్పనరాముని లంక, పాశర్లపూడి, అప్పనపల్లి కాజ్ వే లు మునిగిపోయాయి. 11రోజులుగా వరదముంపులోనే లంక గ్రామాలున్నాయి. మత్స్యకార కుటుంబాలు అనారోగ్యం పాలవుతున్నాయి. వరదలతో ప్రజలు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారు. లంక గ్రామాలు వరద నీటిలో విలవిల్లాడుతున్నాయి.

## పాఠశాల విద్యార్థులకు రంగోలి (ముగ్గుల)పోటీలు

ములుగు , ఆగష్టు 19: (నేటినిజం ప్రతినిధి): ములుగు జిల్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చల్వాయిలో 75 సంవత్సరాల భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాలు ఆజాది కా అమృత్ మహోత్సవ్ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు రంగోలి (ముగ్గుల)పోటీలు నిర్వహించనైనది. విద్యార్థులలో దేశభక్తి నిర్మాణం చేయుట,స్వాతంత్ర్య సముపార్జనలో దేశభక్తుల త్యాగాలను గుర్తు చేయుట మొదలగు అంశాలతో ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుంజ రాజేశ్వర్ రావు,మోలుగూరి రమేష్,ఉప్పుతల ప్రసాద్, దామరాజు సమ్మయ్య, చల్లగురుగుల మల్లయ్య,బూత్కురి శ్యామ్ సుందర్ రెడ్డి,అందె రమాదేవి,భూక్య సరిత,సుతారి మురళీధర్, పూసం శ్రీదేవి,రాయబారపు దీప్తి,కొత్త వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీనివాస్ గౌడ్‌ని కలిసిన సంద్ర వెంకట వీరయ్య

ఖమ్మం, ఆగష్టు 19: (నేటినిజం ప్రతినిధి): కల్లూరు నందు 3.5 కోట్ల రూపాయలతో నిర్మాణ పనులు జరుగుతున్న మినీ స్టేడియం నిర్మాణానికి కృషి చేయాలని హైదరాబాద్ లో రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, క్రీడలు, యువజన సర్వీసులు, శాఖ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ ని వారి కార్యాలయం లో కలిసి సత్తుపల్లి శాసనసభ్యులు సంద్ర వెంకట వీరయ్య కోరారు. కల్లూరు మినీ స్టేడియంలో ఇప్పటికే లైటింగ్ పలు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందని, సౌకర్యార్థం డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని మరికొన్ని వసతులను ఏర్పాటు చేయాలని వినతి పత్రాన్ని ఎమ్మెల్యే సంద్ర వెంకట వీరయ్య, మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ కి అందజేశారు. అదేవిధంగా సత్తుపల్లి నియోజకవర్గంలో బీసీ కమ్యూనిటీ హాల్ లను ఏర్పాటు చేయాలని, నియోజకవర్గంలోని గ్రామాల్లో క్రీడా నైపుణ్యత కలిగిన క్రీడాకారులను ప్రోత్సహించడానికి క్రికెట్ ఆసక్తి కలిగిన వారికి నైపుణ్యతను పెంపొందించేందుకు వారికి క్రికెట్ అకాడమీలో స్థానం కల్పించే విధంగా చూడాలని కోరారు.

## పిల్లలకు దేశ స్వతంత్రం గురించి తెలుపాలి- కలెక్టర్
## పిల్లలకు డ్రై ఫ్రూట్స్ పండ్లు పలాలు పంపిణీ చేశారు

కామారెడ్డి, ఆగష్టు 19: (నేటినిజం ప్రతినిధి): బాలసదనం ను శుక్రవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సందర్శించారు. స్వతంత్ర భారత వజ్రోత్సవాలలో భాగంగా చిన్నారులకు బహుమతులను ప్రధానం చేశారు. దేశభక్తిని పెంపొందించాలనే లక్ష్యంతో చిన్నారులకు క్రీడ పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. చిన్నారులకు స్వీట్లు, పండ్లు, డ్రై ఫ్రూట్స్ పంపిణీ చేశారు. పోలీస్ కళాజాత బృందం వారు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఆస్పత్రిలోని ఆలన పాలియేటివ్ సేవా కేంద్రంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేపట్టారు. కామారెడ్డి పట్టణంలోని ఉపకార గారంను సందర్శించారు. జైల్ సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఖైదీలకు పండ్లు పంపిణీ చేపట్టారు. కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేష్ దోత్రే, అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి .. దాసరి ప్రశాంత్ రెడ్డి

కరీంనగర్ , ఆగష్టు 19: (నేటినిజం ప్రతినిధి): విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ కూడిన నాయకత్వ లక్షణాలను అలవరుచుకోవాలని ట్రినిటీ- విద్యాసంస్థల చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి పేర్కొన్నారు. శు క్రవారం జిల్లా కేంద్రంలోని ట్రినిటీ- సెకండరీ పాఠశాలలో జరిగిన విద్యార్థుల ఎలక్షన్ డే కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. విద్యార్థులు క్లాస్ రూమ్ లీడర్‌ను ఎంచుకోవడంలో ఒక సమదృష్టి పాటించడమే కాకుండా ఓటింగ్ విధానాన్ని కూడా అలవర్చుకోవడానికి ఈ ఎలక్షన్ కార్యక్రమం దోహదం చేస్తుందన్నారు. ఆయా తరగతుల వారీగా విద్యార్థులు తమ ఓటింగ్ ద్వారా నాయకుడిని ఎంచుకున్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు విలువను ఉపాధ్యాయులు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపల్ రణధీర్ రెడ్డి, ఉపాధ్యాయులు కుమారస్వామి, అంజయ్య, శ్రీనివాస్, ఇన్నారెడ్డి, రాకేష్ వర్మ, కిషోర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ ముందుకెళ్తున్నారు

**మెదక్ కలెక్టరేట్ కార్యాలయంలో ముగ్గుల పోటీలు**

**ముగ్గుల పోటీలను ప్రారంభించిన జిల్లా అదనపు కలెక్టర్ రమేష్**

మెదక్, ఆగష్టు 19 (నేటినిజం ప్రతినిధి):మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ ముందుకు వెళ్తున్నారని ఇది ఎంతో ఆనందకరమని మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ రమేష్ అన్నారు. స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా శుక్రవారం మెదక్ జిల్లా కలెక్టరేట్ ఆవరణలో ఆయా శాఖల మహిళా అధికారులు, సిబ్బందికి ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ రమేష్ ప్రారంభించి మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో పురుషులకు ధీటుగా మహిళలు సైతం అన్ని రంగాల్లో రాణిస్తూ ముందుకు దూసుకెళ్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి సూచనల మేరకు స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా ఈనెల 8వ తేదీ నుంచి 22వ తేదీ వరకు ప్రతిరోజూ ఒక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని... దీనిలో భాగంగా జిల్లా కలెక్టర్ హరీశ్ ఆదేశాల మేరకు శుక్రవారం కలెక్టరేట్?లో విధులు నిర్వహించే మహిళా అధికారులు, సిబ్బందికి ముగ్గుల పోటీలను నిర్వహించామని పేర్కొన్నారు. జిల్లా మహిళా సమాఖ్య, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఈ పోటీలను నిర్వహించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ రమేష్ వివరించారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలకు న్యాయనిర్ణేతలుగా జిల్లా అధికారిణిలు విజయలక్ష్మి, రజని వ్యవహరించగా ముగ్గురిని విజేతలుగా ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ (డీఆర్?డీఏ) అధికారి శ్రీనివాస్?, అదనపు పీడీ భీమయ్య, కలెక్టరేట్‌లోని ఆయా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ఈశాన్య ప్రాంత పని సంస్కృతి విప్లవాత్మకంగా మారింది: కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్

న్యూఢిల్లీ, ఆగష్టు 19: ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్వర్యంలో ఈశాన్య రాష్ట్రాల పని సంస్కృతి గత ఎనిమిది సంవత్సరాలలో విప్లవాత్మకంగా రూపాంతరం చెందిందని చెందుతోందని కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ , శాఖ సహాయ మంత్రి (స్వతంత్ర హోదా) ఎర్త్ సైన్సెస్ శాఖ సహాయ మంత్రి (స్వతంత్ర హోదా ) , పీఎంవో, సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్లు, అణుశక్తి, అంతరిక్ష శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు.

తత్ఫలిత0గా, ఇప్పుడు ఈశాన్య ప్రా0తాల్లోని ప్రాజెక్టులు నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి అవుతున్నాయని, కేంద్ర నిధుల వినియోగ0 దాదాపు 100 శాత0గా ఉ0దని కేంద్ర మంత్రి చెప్పారు. ప్రతి రాష్ట్రం కేంద్ర రాజధానికి రైలుమార్గం ద్వారా అనుసంధానించ బడిందని, ఎనిమిది రాష్ట్రాలలో ప్రతి ఒక్కటి స్వంత విమానాశ్రయాన్ని ఏర్పాటు చేస్తుండగా, గౌహతి ఒక ముఖ్యమైన అంతర్జాతీయ విమానాశ్రయంగా మారిందని ఆయన తెలిపారు.

అరుణాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి పెమా ఖండూతో కలిసి "పరిపాలన సంస్కరణల ద్వారా ప్రజలను, ప్రభుత్వాన్ని దగ్గరగా తీసుకురావడం" అనే అంశంపై రెండు రోజుల ప్రాంతీయ సదస్సును ప్రారంభించిన డాక్టర్ జితేంద్ర సింగ్, 2014 కు ముందు, వరుస కేంద్ర ప్రభుత్వాల ముందు చూపు లేని విధానాల కారణంగా ఈశాన్య ప్రాంతం ఆర్థికంగా నష్టపోయిందని, కానీ 2014 లో మోదీ ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే, ఈ ప్రాంతాన్ని దేశంలోని ఇతర అభివృద్ధి చెందిన ప్రాంతాలతో సమానంగా

తీసుకురావడానికి అన్ని ప్రయత్నాలుజరుగుతాయని ప్రధాన మంత్రి చేసిన ప్రకటన వాస్తవ రూపం దాలుస్తోందని పేర్కొన్నారు.

గ త ఎనిమిదేళ్ళ లో అభివృద్ధి అంతరాలను విజయవంతంగా పూడ్చడమే కాకుండా ఈశాన్య ప్రాంతం కూడా మానసిక ఆత్మవిశ్వాసాన్ని పొందిందని ఆయన అన్నారు. రోడ్డు, రైలు, విమాన కనెక్టివిటీ పరంగా గణనీయమైన అభివృద్ధి ఈ ప్రాంతం అంతటా మాత్రమే కాకుండా దేశవ్యాప్తంగా కూడా సరుకులు , వ్యక్తుల రవాణాను సులభతరం చేయడానికి దోహదపడుతోందని మంత్రి తెలిపారు.

నరేంద్ర మోదీ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాతే అరుణాచల్ ప్రదేశ్ వంటి సుదూర ఈశాన్య రాష్ట్రాలతో పాటు ఇతర కొండ ప్రాంతాలు, , వెనుకబడిన ప్రాంతాల్లో ప్రజలకు అన్ని రంగాలలో సాధికారత కల్పించే దిశగా ఇలాంటి సదస్సులు జరుగుతున్నాయని డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు. పరిపాలనా సంస్కరణలు, ప్రజా ఫిర్యాదుల శాఖ ఇటానగర్ కాన్ఫరెన్స్ కు ముందు మేఘాలయలో 2019 ఆగస్టులో ఇ-గవర్నెన్స్ పై నేషనల్ కాన్ఫరెన్స్ ను నిర్వహించిందని, అందులో ఉత్తమ విధానాలు, అత్యాధునిక సాంకేతిక అభివృద్ధి మార్పులను పరస్పరం పంచుకుని , సమర్థవంతమైన పాలన , మెరుగైన ప్రజా సేవలను అందించడానికి వాటిని ఉపయోగించుకోవడానికి ఇ-గవర్నెన్స్ పై 'షిల్లాంగ్ డిక్లరేషన్' ను ఆమోదించడం జరిగిందని డాక్టర్ జితేంద్ర సింగ్ వివరించారు.

అరుణాచల్ ప్రదేశ్ ప్రభుత్వం , సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్, హైదరాబాద్ సహకారంతో డిపార్ట్ మెంట్ ఆఫ్ అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్ అండ్ పబ్లిక్ గ్రీవియెన్స్ ఈశాన్య రాష్ట్రాలకు మొట్టమొదటి జిల్లా సుపరిపాలన సూచికను అభివృద్ధి చేసిందని, ఇది జాతీయ సుపరిపాలన సూచిక తరహాలో జిల్లాల్లో పరిపాలన సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి ఈశాన్య రాష్ట్రాలకు మొట్టమొదటిదని డాక్టర్ జితేంద్ర సింగ్ తెలియజేశారు. అరుణాచల్ ప్రదేశ్ లోని ప్రతి జిల్లా ర్యాంకింగ్స్ ను నెలవారీ ప్రాతిపదికన పర్యవేక్షించడానికి , అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రంలో పనితీరును బెంచ్ మార్క్ చేయడంలో సహాయపడటానికి ఒక జిల్లా సుపరిపాలన పోర్టల్ ను అభివృద్ధి చేయడానికి అరుణాచల్ ప్రదేశ్ ప్రభుత్వంతో కలిసి పని చేయాలని డిఎఆర్ పిజి యోచిస్తోందని ఆయన చెప్పారు. అరుణాచల్ ప్రదేశ్ జిల్లా సుపరిపాలన సూచిక తరహాలో ఈశాన్య ప్రాంతం కోసం వార్షిక మెరుగుదలలను ట్రాక్ చేసే ఒక ఆన్ లైన్ సుపరిపాలన సూచికను నిర్మించడం వాంఛనీయం అని, అప్పుడు దీనిని డిజిటల్ పోర్టల్ ద్వారా పర్యవేక్షించవచ్చని అన్నారు. .

తూర్పు ఆసియాకు అరుణాచల్ ను ప్రధాన ద్వారంగా మార్చేందుకు ప్రధాని మోదీ కృషి చేస్తున్నారని డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు. జాతీయ భద్రతకు సంబంధించి అరుణాచల్ పాత్ర కు అనుగుణంగా ఆధునిక మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ప్రకృతి అరుణాచల్ కు చాలా సంపదను ప్రసాదించిందని, అరుణాచల్ ప్రదేశ్ పర్యాటక సామర్థ్యాన్ని ప్రపంచం మొత్తానికి తీసుకెళ్లడానికి కేంద్రం కూడా ప్రయత్నిస్తోందని చెప్పారు.

పరిపాలనా సంస్కరణల పై డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ, 21 వ శతాబ్దపు పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సింగిల్ విండో ఏజెన్సీలపై ఆధారపడి ఉ ంటుందని భారతదేశం భావిస్తోందని, ఇది ప్రజలు మెరుగైన సేవలను పొందడానికి సమాచారాన్ని ఉపయోగించడానికి సహాయపడుతుందని అన్నారు. వన్ నేషన్ వన్ పోర్టల్, మెరుగైన పౌరుల ఔట్రీచ్ కోసం బహుభాషా సిపిగ్రామ్ లు, ఫిర్యాదుల పరిష్కారం యొక్క నాణ్యతను కొలవడానికి డేటా విశ్లేషణ, ఫీడ్ బ్యాక్ కాల్ సెంటర్లు మరియు సిపిగ్రామ్స్ పోర్టల్ లో సిటిజన్ ట్రాన్స్ క్రిప్ట్ ల కొరకు ఏర్పాటు వంటి అనేక విధానాలను ఆలోచిస్తున్నట్లు ఆయన తెలిపారు.

ప్రజలకు మరింతగా చేరువ అయ్యేందుకు వన్ నేషన్ వన్ పోర్టల్, బహుభాషా సి పి జి ఆర్ ఎ ఎం లు, ఫిర్యాదుల పరిష్కార నాణ్యతను కొలవడానికి డేటా అనలిటిక్స్, ఫీడ్‌బ్యాక్ కాల్ సెంటర్‌లు, సి పి జి ఆర్ ఎ ఎం ఎస్ పోర్టల్‌లో పౌరుల ట్రాన్స్‌క్రిప్ట్‌ల కోసం సదుపాయం సహా అనేక పద్ధతులను పరిశీలించినట్లు ఆయన తెలిపారు.

2047 నాటికి భారతదేశం నిబద్ధత కలిగిన ప్రభుత్వోద్యోగుల తో పాలించబడుతుందని , అత్యంత సమర్థవంతంగా జాతి కి సేవ చేస్తుందని తాను విశ్వసిస్తున్నట్టు చెబుతూ డాక్టర్ జితేంద్ర సింగ్ తమ ప్రసంగాన్ని యువ ప్రభుత్వోద్యోగులను ఎతిబతినినిఏ2047 దిశగా ప్రేరేపించడం , నిమగ్నం చేయడం చాలా ముఖ్యం అని అన్నారు.ఎ.ఆర్.పి.జి సంయుక్త కార్యదర్శి శ్రీ ఎన్.బి.ఎన్.రాజ్ పుత్ స్వాగతోపన్యాసం చేశారు. స్వాగతోపన్యాసం అనంతరం, అరుణాచల్ ప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ధర్మేంద్ర; డిఒఎన్ఇఆర్ కార్యదర్శి శ్రీ లోక్ రంజన్ , ఎఆర్ పిజి కార్యదర్శి శ్రీ వి. శ్రీనివాస్ కూడా ప్రారంభ సమావేశంలోప్రసంగించారు.

# కంటపడిన కొండపర్తి దగ్గరలో మన జాతీయ రహదారి

ములుగు , ఆగష్టు 19: (నేటినిజం ప్రతినిధి): ములుగు నుండి ఏటూరునాగారం బహుజాన నిర్మా ణం కోసం వెళ్తున్న క్రమంలో తాడ్వాయి గ్రామానికి ముందు కొండపర్తి దగ్గరలో మన జాతీయ రహదారి 163 లో ఈ పరిస్థితి కంటపడింది.

కొట్లాడి ప్రాణాలు అర్పించి తెచ్చుకున్న తెలంగాణ బంగారు తెలంగాణ అంటూ కమీషన్ల తెలం గాణగా మార్చారు అని చెప్పడానికి కండ్ల ముందు కనబడే ఈ సంఘటనా నిదర్శనంగా కనబడుతుంది.

-రోడ్డు మధ్యలో లోడ్ తో ఉ న్న లారీ అందుగులో దిగబడడం ఇప్పటి వరకు అధికారులు పట్టించుకోపోవడంలో ఆంతర్యం ఏంటో చెప్పాలని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు బొట్ల కార్తీక్ గారు డిమాండ్ చేశారు..

ఈ కార్యక్రమం భాగస్వాములుగా ఛఖ్ములుగు నియోజకవర్గ అసెంబ్లీ ఇంచార్జ్ కోట్టేపాక శ్రీనివాస్ గారు అసెంబ్లీ ఉ పాధ్యక్షులు పసులది ముఖేష్ గారు

ఈగ కేసీఆర్ ఆటలు తెలంగాణ లో సాగవు అని ప్రజలు తప్పకుండా ఈ ఎలక్షన్ లో తగిన గుణపాఠం చెప్తారిని అన్నారు.

ఇలాంటి పరిస్థితి మళ్ళీ ప్రజలు ఎదుర్కోకుండా ఉండాలంటే తెలంగాణ రాష్ట్ర సంపదను కమిషన్లకు కక్కృతి పడకుండా నిబద్ధతగా నిర్మాణం చేసే పార్టీ బహుజన్ సమాజ్ పార్టీ అని బహుజన రాజ్యంలో ఇలాంటి పరిస్థితికి తావులేదని కార్తిక్ గారు చెప్పడం జరిగింది..

# స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో వైభవంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

ఖమ్మం, ఆగష్టు 19: (నేటినిజం ప్రతినిధి): నగరంలోని స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు వైభవంగా జరిగాయి. పాఠశాల చిన్నారులు శ్రీకృష్ణుడు గోపి రాధ వేషధారణలతో, శ్రీకృష్ణుడు వెన్నెల దొంగలించడం గోపికలను ఆటపట్టించడం పిల్లనుగ్రోవితో గోమాతలను కాపలా కాయటం వంటి వేషాధారలతో ప్రత్యేకంగా చిన్నారులు అలరించారు. వివిధ వేషధారణలతో ముస్తాబయి చిన్నారులు పాఠశాలలో "శ్రీ కృష్ణాష్టమి" వేడుకలలో ఆనందోత్సాహాల మధ్య "ఉట్టి కొట్టి" ఘనంగా శ్రీకృష్ణాష్టమి జరుపుకున్నారు. రంగులతో రంగవల్లులతో చిన్ని కృష్ణుడి పాదాల ముద్రలతో రంగులను వేశారు. సుందరంగా తీర్చిదిద్దిన పాఠశాల ఆవరణలో శ్రీకృష్ణుడు వేషధారణలతో గోపికల వేషాధారణలతో పరస్పరం ఆడుకుంటూ చిన్నారులు శ్రీ కృష్ణాష్టమి వేడుకలను సంబరంగా నిర్వహించారు. దేవునిపై భక్తి శ్రీ కృష్ణుడి యొక్క లీలలను నాటి చరిత్రను విద్యార్థులకు ఉపాధ్యాయులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింత నిప్పు సుకన్య, పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

శ్రావణ మాసం సందర్భంగా వరలక్ష్మి వ్రతాన్ని పురస్కరించుకుని శ్రీ ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యం లో శ్రీమతి నాగ హరిప్రియ సహకారంతో 19.8.22, శుక్రవారం సాయంత్రం 5 గంటల 04 నిమిషాలకు విజయప్రతాప్ అపార్ట్మెంట్స్ ,విద్యానగర్ లో 9 మంది ముత్తైదువులకు కొత్త చీరలు,పసుపు,కుంకుమ, తాంబూలం,పసుపుతాడు,గాజులు,ఇవ్వడము జరిగింది.మన సంస్కృతి సాంప్రదాయాలు ఎంతో గొప్పవని,వీటిని ముందు తరాల వారికి కూడా అందించాలనే సంకల్పం తో ,ప్రతి సంవస్త్రము ఈ కార్యక్రమము కొనసాగించాలని అనుకుంటున్నట్లు సంస్థ వ్యవస్థాపక కార్యాదర్శి పాలపర్తి సంధ్యా రాణి అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రగతి,డా.ప్రభావతి, వేణు గీతికాతదితరులు పాల్గొన్నారు.పాలపర్తి సంధ్యారాణిశ్రీ ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్వ్యవస్థాపక, కార్యదర్శి

## నగరంలో ఆరు లక్షల మట్టి గణేష్ విగ్రహాల తయారీ

హైదరాబాద్, ఆగష్టు 19: మట్టి గణేశ్ విగ్రహాలను తయారు చేయడం ఓక ఎత్తయితే.. వాటిని పంపిణీ చేయడం మరో ఎత్తు. భక్తులకు చేర్చడానికి గతంలో నగరానికి చెందిన ఓ స్వచ్ఛంధ సంస్థకు హెచ్ఎండీఏ 500 మట్టి గణేశ్ విగ్రహాలను అందించింది. అయితే ఆ స్వచ్ఛంద సంస్థ అందులో సగం వరకు మాత్రమే పంపిణీ చేయడంతో మిగతా సగం అలాగే ఉండి పోయాయి. వినాయక చవితి పండుగ తర్వాత ఆ విగ్రహాలు ఎందుకు పనికి రాకుండా పోయాయి. ఆరుబయట ఉండటంతో వర్షానికి తడిసి పాడై పోయాయి. స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేటర్లు, ఇతర సంఘాలకు గత ఏడాది అందించిన గణపతి విగ్రహాలు భక్తులకు పంపిణీ చేసేలా మానిటరింగ్ చేయడంలో జీహెచ్ఎంసీతో పాటు హెచ్ఎండీఏ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డులు విఫలమయ్యాయనే విమర్శలు వెల్లువెత్తాయి. తాజాగా ఈ ఏడాది నగరంలో ఉచిత విగ్రహాల పంపిణీకి ఈ మూడు ప్రభుత్వ సంస్థలు మరోసారి సిద్ధమయ్యాయి. అయితే వీటి తయారీ, ప్రచారంలో చూపించిన చొరవ పంపిణీలో చూపించక పోవడంతో సగం విగ్రహాలు వృథా అవుతున్నాయని తెలుస్తోంది. గతం పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

వినాయక చవితి పండుగను పురస్కరించుకుని పర్యావరణానికి ఎలాంటి ముప్పు లేకుండా నగరంలో మట్టి గణపతులను ఉచితంగా నగర వాసులకు పంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం భారీ ఏర్పాట్లకు శ్రీకారం చుట్టింది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) ఆధ్వర్యంలో 4లక్షలు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఆధ్వర్యంలో ఒక లక్ష, హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్ మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ) ఆధ్వర్యంలో మరో లక్ష మొత్తం 6లక్షల విగ్రహాలను పంపిణి చేయనున్నారు. ఇందుకు సంబంధించి ఆయా శాఖలు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు చేశాయి. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ ఇతర రసాయనాలతో తయారు చేసిన విగ్రహాలను నవరాత్రుల తర్వాత హుస్సేన్ సాగర్ తో పాటు నగరంలోని పలు జలాశయాల్లో వేయడం వల్ల పొల్యూషన్ పెరిగిపోతున్న నేపథ్యంలో ప్రభుత్వ ఉచిత మట్టి విగ్రహాల పంపిణి చేపట్టింది.

## క్రీడలను ప్రారంభించిన కలెక్టర్ మేయర్ సుడా చైర్మన్

ఖమ్మం, ఆగష్టు 19: (నేటినిజం ప్రతినిధి): 75 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ సూచనలు మేరకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వతంత్ర భారత వజ్రోత్సవ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఖమ్మం నగరంలోని సర్దార్ పటేల్ ఇండోర్ స్టేడియంలో బ్యాడ్మింటన్ ఆటల పోటీలను జిల్లా కలెక్టర్ గౌతమ్ తో కలిసి ఖమ్మం నగర మేయర్ నీరజ, ఖమ్మం సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అధికారి పరంధామ రెడ్డి, కార్పొరేటర్ కమర్తపు మురళి, ఖమ్మం బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల పాలిట ఆపద్బాంధవుడు కేసీఆర్ : ఎమ్మెల్యే దాసరి

కరీంనగర్ , ఆగష్టు 19: (నేటినిజం ప్రతినిధి): రాష్ట్రంలోని నిరుపేదల పాలిట ముఖ్యమంత్రి కేసీఆర్ ఆపద్బాంధవుడిగా నిలుస్తున్నారని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నియోజకవర్గంలోని 101 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన రూ. 34.35 లక్షల విలువ గల చెక్కులను ఎమ్మెల్యే దాసరి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అనారోగ్యం పాలైన, ప్రమాదాల్లో గాయపడి చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు పడుతున్న వారికి సీఎం సహాయనిధి ద్వారా తెలంగాణ ప్రభుత్వం ఆర్థిక భరోసా ఇస్తుందన్నారు. పేద ప్రజలు ఆపద సమయంలో సీఎంఆర్ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు జిల్లా అధ్యక్షుడు కాసర్ల అనంత రెడ్డి, ఎంపీపీలు నూనెటి సంపత్, బండారి ప్రవంతి శ్రీనివాస్, బాలాజీ రావు, జడ్పీటీసీలు బండారి రామ్మూర్తి, వంగళ తిరుపతి రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు, మున్సిపల్ చైర్ పర్సన్ లు,పీఏసీఎస్ ఛైర్మెన్‌లు, ఏఎంసీ ఛైర్మెన్‌లు, పట్టణాధ్యక్షులు, సర్పంచ్‌లు, ఎంపీటీ-సీలు, కౌన్సిలర్ లు, కో ఆప్షన్ లు, ఉప సర్పంచ్‌లు, గ్రామ శాఖ అధ్యక్షులు, తెరాస ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వర్షాలు తగ్గడంతో పెరిగిన విద్యుత్ డిమాండ్!

న్యూఢిల్లీ, ఆగష్టు 19: ప్రస్తుతం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో సుమారు 55 లక్షలకుపైగా ఉన్న విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ సరఫరా కోసం 33కేవీ సబ్‌స్టేషన్లు 340లకుపైగా ఉన్నాయి. గత నెలన్నర నుంచి వర్షాల ప్రభావంతో ఏసీలు, ఫ్యాన్ల వాడకం తగ్గడంతో విద్యుత్ డిమాండ్ 43మిలియన్ యూనిట్లకు పడిపోయింది. అయితే గత వారం రోజులుగా వర్షాలు తగ్గుముఖం పట్టి ఎండలు వస్తుండడంతో తిరిగి ఫ్యాన్లు, ఏసీలకు పని పెరిగింది. గత వారం రోజులుగా విద్యుద్ డిమాండ్ 46 మిలియన్ యూనిట్ల నుంచి 54 మిలియన్ యూనిట్ల మధ్య ఉంది.

ఈసారి ఎండాకాలంలో రికార్డు స్థాయిలో 72 మిలియన్ యూనిట్లకు చేరుకున్న విద్యుత్ డిమాండ్ వర్షకాలం వచ్చే సరికి 30శాతం డిమాండ్ తగ్గిపోయి కేవలం 43 మిలియన్ యూనిట్లకు చేరుకుంది. ప్రస్తుతం తిరిగి 54 మిలియన్ యూనిట్లకే పరిమితమైంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో విద్యుత్ డిమాండ్ వర్షాల ప్రభావంతో 2400 మెగావాట్లకు చేరుకుంది. అయితే ప్రస్తుతం విద్యుత్ డిమాండ్ ఒక్కసారిగా పెరిగిపోయి 2,900 మెగావాట్లకు చేరుకుంది. కేవలం వారం రోజుల వ్యవధిలోనే సుమారుగా 500 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ పెరిగింది.

# ప్రతి ఆలయం,ఇంట్లో గోపూజ జరగాలన్నదే లక్ష్యం : టీటీడీ చైర్మన్

తిరుపతి , ఆగష్టు 19: గోకులాష్టమి రోజునే కాకుండా రోజూ ప్రతి ఆలయం, ప్రతిఇంట్లో గోపూజ జరగాలన్నదే టీటీడీ లక్ష్యమని టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి చెప్పారు. గోపూజ నిర్వహించే ఆలయాలకు ఆర్థిక వనరులు లేకపోతే వాటికి తోడ్పాటు అందించే ఆలోచన కూడా చేస్తామని ఆయన చెప్పారు.

గోకులాష్టమి సందర్భంగా శుక్రవారం టీటీడీ గోసంరక్షణ శాలలో గోకులాష్టమి ? గోపూజ మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు స్వామి వారి ఆశీస్సులతో బాగా చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.

గుడికో గోమాత కార్యక్రమం ద్వారా దేశవ్యాప్తంగా 200 ఆలయాలకు గోవులు, దూడలను దానంగా ఇచ్చామన్నారు. ఇంకా ఆలయాలు, మఠాలు ముందుకు వస్తే గోమాత దూడను ఉచితంగా అందించేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు. గో పూజ విశిష్టతను భక్తులకు తెలియజేయాలనే ఉద్దేశంతో అలిపిరి వద్ద సప్తగో ప్రదక్షణ మందిరాన్ని నిర్మించి నట్లు ఆయన తెలిపారు. గో ఆధారిత వ్యవసాయానికి ప్రోత్సాహం ఇస్తూ, రైతులకు ఆవులు, ఎద్దులు ఉచితంగా అందిస్తున్నట్లు చెప్పారు.

గో ఆధారిత వ్యవసాయంతో పండిస్తున్న పంటలను రైతుల నుంచి టీటీడీనే కొనుగోలు చేస్తోందని ఆయన తెలిపారు. అనంతరం చైర్మన్ గోసంరక్షణ శాలలో నిర్వహిస్తున్న వేంకటేశ్వర దివ్య మహా మంత్ర యజ్ఞం పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకు ముందు అలిపిరి వద్ద నిర్మించిన సప్త గో ప్రదక్షణ మందిరంలో వైవి సుబ్బారెడ్డి గోపూజలో పాల్గొన్నారు. వేణుగోపాల స్వామివారి పూజలో పాల్గొని గోమాతలకు దాణా, మేత, పండ్లు అందించారు.

# సీబీఐ దర్యాప్తును స్వాగతిస్తున్నాం: కేజ్రీవాల్

న్యూఢిల్లీ, ఆగష్టు 19: ఢిల్లీ ప్రభుత్వం ఇటీవల కొత్త ఎక్సైజ్ పాలసీని ఉపసంహరించుకున్న విషయం తెలిసిందే. అయితే ఆ విధానం అమలులో భారీ అక్రమాలు చోటుచేసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఇవాళ ఢిల్లీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియా ఇంట్లో సీబీఐ సోదాలు నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా ఆ రాష్ట్ర సీఎం అరవింద్ కేజ్రీవాల్ కూడా స్పందించారు. తన ట్విట్టర్‌లో అతను రియాక్ట్ అయ్యారు. సీబీఐని స్వాగతిస్తున్నట్లు చెప్పిన కేజ్రీ.. ఆ దర్యాప్తు సంస్థకు పూర్తిగా సహకరించనున్నట్లు వెల్లడించారు. ఈ విచారణ ద్వారా ఏమీ బయటకురాదు అని ఆయన నమ్మకాన్ని వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఢిల్లీలో సుమారు 20 ప్రాంతాల్లో సోదాలను నిర్వహిస్తున్నారు.

ఢిల్లీలో స్కూళ్ల అభివృద్ధి కోసం సిసోడియా ఎంతో చేశారని, ఢిల్లీ ఎడ్యుకేషన్ మోడల్‌ను ప్రశంసిస్తూ అమెరికాకు చెందిన న్యూయార్క్ టైమ్స్ పత్రికలో ఇవాళ ఫ్రంట్ పేజీలో కథనం ప్రచురితమైందని, అయితే ఆ రోజునే కేంద్ర ప్రభుత్వం సిసోడియాపై తనిఖీలు చేపట్టడం శోచనీయమన్నారు. గతంలో తమపై ఎన్నోసార్లు సోదాలు జరిగాయని కేజ్రీ అన్నారు.

# మత్స్యరంగం అభివృద్ధి పథకానికి టెక్నాలజీ అభివృద్ధి బోర్డు అండ

న్యూఢిల్లీ, ఆగష్టు 19: దేశ ప్రధాన ఉత్పాదనా రంగాల్లో, అతివేగంగా అభివృద్ధి చెందుతున్న మత్స్యరంగం కూడా ఉంది. ఆర్థికాభివృద్ధిలోనే కాక, దేశం మొత్తం అభివృద్ధిలో మత్స్యరంగం కీలకపాత్ర పోషిస్తూ వస్తోంది. గుణాత్మక అభివృద్ధికి, సత్వర అభివృద్ధికి అవకాశం ఉన్న "సన్‌రైజ్ సెక్టార్"గా మత్స్యరంగం గుర్తింపు పొందింది. సమవృద్ధి, సమ్మిళత అభివృద్ధి ద్వారా ఈ రంగం దేశానికి ఆర్థిక పరిపుష్టిని కూడా అందించబోతోంది.

దేశవ్యాప్తంగా కోటి 45లక్షల మందికి ఉపాధిని, 2కోట్ల 80లక్షల మంది మత్స్యకారులకు జీవనోపాధిని కల్పించడానికి శక్తివంతమైన ఛోదకశక్తిగా మత్స్య రంగం గుర్తింపు పొందింది. సాంకేతిక పరిజ్ఞానపరమైన చర్యలు, సృజనాత్మక పరిష్కారాల ద్వారా క్షేత్రస్థాయిలో సవాళ్లను ఎదుర్కొనడానికి, తగిన పరిష్కారాలను అందించడానికి ముందుకు రావలసిందిగా దేశంలోని ఔత్సాహిక యువ పారిశ్రామికవేత్తలను ఈ మత్స్యరంగం కోరుతోంది. ఇందుకోసం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర మంత్రివర్గం ఒక వినూత్న పథకాన్ని తీసుకువచ్చింది. మత్స్యరంగంలో సుస్థిర, బాధ్యతాయుత అభివృద్ధి ద్వారా 'నీలి విప్లవం' తీసుకువచ్చే లక్ష్యంతో 'ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన (పి.ఎం.ఎం.ఎస్.వై.)' పేరిట ఒక పథకానికి రూపకల్పన చేశారు. 2024-25వ సంవత్సరానికల్లా దాదాపు 9శాతం వార్షిక వృద్ధిరేటుతో 2.20కోట్ల మెట్రిక్ టన్నులకు చేపల ఉత్పత్తిని పెంచడమే లక్ష్యంగా ఈ పథకాన్ని చేపట్టారు. ఎగుమతుల ద్వారా ఆదాయాన్ని రెట్టింపు చేయాలని తద్వారా ఆదాయాన్ని లక్షకోట్ల రూపాయలకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. రానున్న ఐదేళ్ల కాలంలో మత్స్య రంగంలో 55లక్షల మందికి ప్రత్యక్షంగా ఉపాధి అవకాశాలను కల్పించాలని కూడా ఈ పథకం ద్వారా నిర్దేశించుకున్నారు.

అభివృద్ధి చెందడానికి మత్స్యరంగానికి ఉన్న సామర్థ్యాన్ని కేంద్ర సైన్స్ టెక్నాలజీ శాఖకు చెందిన చట్టబద్ధ సంస్థ అయిన టెక్నాలజీ అభివృద్ధి బోర్డు (టి.డి.బి.) గుర్తించింది. ఇజ్రాయెల్ సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో మహారాష్ట్రలోని నవీముంబైకి చెందిన ఫ్రాంటెన్‌హెడ్ ఫార్మ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ చేపట్టిన ప్రాజెక్టుకు టెక్నాలజీ అభివృద్ధి బోర్డు తగిన మద్దతును అందిస్తోంది. ఇజ్రాయెల్ సాంకేతిక పరిజ్ఞానంతో 'అడ్వాన్స్‌డ్, ఇన్‌టెన్సివ్, ఆల్ మేల్ తిలాపియా అక్వాకల్చల్ ప్రాజెక్ట్' పేరిట చేపట్టిన కార్యక్రమానికి తగిన సహాయ సహకారాలను బోర్డు అందిస్తోంది. ఈ ప్రాజెక్టు ద్వారా కంపెనీకి రూ. 29.78కోట్లు ఖర్చవుతుండగా, అందులో రూ. 8.42కోట్ల రుణ సహాయాన్ని అందించేందుకు పరస్పర అవగాహనా ఒప్పందాన్ని టి.డి.బి. కుదుర్చుకుంది. 'తిలాపియా' అనేది, ఎంతో ఉత్పాదకత కలిగిన, అంతర్జాతీయ వాణిజ్య అవకాశాలు కలిగిన చేపగా ఇపుడు రూపుదాల్చింది. తిలాపియా రకం చేపల పెంపకం ప్రపంచంలోని అనేక దేశాల్లో వాణిజ్యపరంగా ప్రజాదరణ పొందింది. వేగంగా పెరగడం, పెంపకం ఖర్చు తక్కువగా ఉండటం కారణంగా, తిలాపియాను "అక్వాటిక్ చికెన్"గా మత్స్యరంగం నిపుణులు అభివర్ణిస్తున్నారు. ఈ రోజున ప్రపంచ స్థాయిలో పేరుపొందిన చేప తిలాపియా తప్ప మరొకటి కనిపించడం లేదు.

భారతదేశంలో తిలాపియా చేపల సాగును, పెంపకాన్ని బాధ్యతాయుతంగా చేపట్టేందుకు ఫ్రాంటెన్‌హెడ్ ఆగ్రో ఫార్మ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఒక పరిపూర్ణమైన ఉత్పదకా వ్యవస్థను (అందదశనుంచి చేపదశకు ఎదిగేంతవకూ వరకూ) కర్ణాటక రాష్ట్రంలోని ముధోల్‌లో ఏర్పాటు చేస్తోంది. ఇజ్రాయెల్‌లోని నిర్ డేవిడ్ ఫిష్ బ్రీడింగ్ ఫార్మ్‌కు చెందిన హెర్మన్ నిల్వలనుంచి దిగుమతి చేసుకుని ఈ సాగును చేపడతారు. 500 టన్నుల తిలాపియా చేపలను ఉత్పత్తి చేయాలని కంపెనీ లక్ష్యంగా నిర్దేశించుకుంది. తిలాపియా రకానికి చెందిన ఒరియో క్రోమిస్ నిలోటికస్ (మగజాతి), ఒరియో క్రోమిస్ ఔరియస్ (ఆడజాతి) సంకర చేపలను హెర్మన్‌నుంచి తెప్పిస్తారు. ఎక్కువ వృద్ధి రేటు, తక్కువ స్థాయి ఉష్ణోగ్రతలను కూడా తట్టుకోగలగడం, కాంతివంతమైన (ఆకర్షణీయమైన) రంగును కలిగి ఉండటం వంటివి ఈ చేపల ప్రత్యేక లక్షణాలు.

చేపల పెంపకం, ఉత్పత్తిలో ఇజ్రాయెల్ దేశానికి చెందిన అక్వాకల్చల్ ప్రొడక్షన్ టెక్నాలజీ లిమిటెడ్ (ఎ.పి.టి.ఐ.ఎల్.) సాంకేతిక పరిజ్ఞానాన్ని ఈ కంపెనీ చేపట్టింది. 2020వ సంవత్సరంలో కుదిరిన టెక్నాలజీ సర్వీస్ ఒప్పందం ప్రకారం ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని కంపెనీ చేపట్టింది. తీరప్రాంతంతో అనుసంధానంకాని భూభాగాల్లోని మెట్టప్రాంతాల్లో నదులనుంచి సీజన్‌లో మాత్రమే అందే నీటి సరఫరాతో చేపల సాగును చేపట్టేందుకు ఈ ఒప్పందం కుదుర్చుకున్నారు. ఇదే సాగును హేతుబద్ధమైన నీటి వనరుల సహాయంతో దేశంలోని ఇతర ప్రాంతాల్లో కూడా చేపట్టే అవకాశం ఉంది.

రాజేశ్ కుమార్ పాఠక్, కార్యదర్శి, టెక్నాలజీ అభివృద్ధి బోర్డు:

"మత్స్య రంగంపై భారత ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధను చూపుతోంది. నీలి విప్లవం ద్వారా మత్స్యకారులను ఆర్థికంగా పరిపుష్టం చేసేందుకు ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటోంది. మత్స్యరంగానికి, ప్రత్యేకించి, 'తిలాపియా చేప'కు ఎగుమతి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ప్రపంచ మార్కెట్‌లో తిలాపియా రకానికి భారీ స్థాయి గిరాకీ ఉన్న నేపథ్యంలో, దీనికి ఎగుమతి అవకాశాలు కూడా ఎక్కువగా ఉన్నాయి. మత్స్య రంగంలో ఎగుమతుల ఆదాయాన్ని రెట్టింపు చేసి, లక్షకోట్ల రూపాయలకు చేర్చేందుకు ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన (పి.ఎం.ఎం.ఎస్.వై.) పేరిట చేపట్టినపథకానికి దిగుమతి చేసుకున్న సాంకేతిక పరిజ్ఞానం అదనపు సదుపాయంగా ఉపయోగపడనున్నది.

# అధైర్య పడకుండా భవిష్యత్తులో మరొకరికి మార్గదర్శకులుగా ఉన్నత స్థాయికి ఎదగాలి-మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

మహబూబాబాద్, ఆగష్టు 19: (నేటినిజం ప్రతినిధి): అధైర్య పడకుండా భవిష్యత్తులో ఉన్నత స్థాయిలకు ఎదిగి మరొకరికి మార్గదర్శకులుగా నిలవాలని రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి డ ఆర్డబ్ల్యూఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.

శుక్రవారం ఉదయం భారత వజ్రోత్సవాల్లో భాగంగా తొర్రూర్ లోని స్నేహ నివాసంలో అనాథ బాలికలకు పండ్లు స్వీట్లు దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, జిల్లా కలెక్టర్ కె శశాంక లు విచ్చేయగా పిల్లలు ముక్తకంఠంతో అతిథులకు స్వాగత గీతాన్నీ పాడి పుష్పగుచ్చాలను అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ దేశ గొప్పతనాన్ని ఆనాటి స్వాతంత్ర స్ఫూర్తిని, పోరాటాలను నెమరు వేసుకోవాలని, ఆనాటి స్వతంత్ర సమరయోధుల వల్లే నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛకు నిదర్శనమని, దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం 15రోజులపాటు భరత వజ్రోత్సవ ద్వి సప్తహ వేడుకలను ప్రతి గడపలో పల్లెల్లో పట్టణాల్లో ఘనంగా నిర్వహించబడుతుందని, ఎంతోమంది స్వాతంత్రం కోసం ప్రాణ త్యాగాలు, జైలు గోడలను ముద్దాడుతూ శిక్ష లను అనుభవిస్తూ, వివిధ ఉద్యమాలతో శాంతియుతంగా పోరాడుతూ స్వాతంత్ర్యాన్ని సాధించారని, అట్టి చరిత్రలను ప్రతి పౌరులకు తెలియజేస్తూ భారతదేశ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలని, బానిస విముక్తి కోసం అనేక పోరాటాలు చేశారని వారందరూ మనకు స్ఫూర్తిదాయక మని వారి అడుగుజాడల్లో నడవాలని, ప్రత్యేక రాష్ట్రం కోసం 18 సంవత్సరాలు ఏలాగైతే ప్రాణత్యాగాలు అర్పించి శాంతియుతంగా రాష్ట్రాన్ని సాధించు కున్నదంలో దేశ స్వాతంత్ర స్ఫూర్తి ప్రధానమని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.

మీరందరూ నా బిడ్డలని, అధైర్య పడకుండా చదువులో ముందు ఉంటూ రాణించి మరొకరికి మార్గదర్శకులుగా నిలవాలని ధైర్య సాహసాలు పెంపొందించుకోవాలని తెలిపారు. 36 మంది అనాథ బాలికలకు పండ్లు స్వీట్లు దుస్తులు సబ్బులు పంపిణీ చేసి బాగోగులు తెలుసుకొని స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో వారి అడుగుజాడల్లో నడవాలని, మీరంద రూ గాంధీ సినిమా చూసి ఎంతో పోరాట పాఠాలు నేర్చుకొని ఉంటారని, అహింస సత్యమార్గనీను అనుసరించాలని ఉన్నత స్థాయికి వేదగాలని మంత్రి, వారిని దివించారు.

జిల్లా కలెక్టర్ కె శశాంక మాట్లాడుతూ మన ఆలోచనలు గొప్పగా ఉండాలని, 2010 సంవత్సరం నుండి పేదవారి, తల్లిదండ్రులు కోల్పోయిన పిల్లలను చేరదీసి, ఉచిత వసతులను, విద్యను కల్పిస్తూ స్నేహా నివాస్ నిర్వహించబడుతుందని, 36 మంది విద్యార్థులు ఉన్నారని వారందరికీ మెరుగైన వసతులు కల్పిస్తూ విద్యను అందిస్తున్నారని, స్నేహా నివాస్ వారి సేవలు వెలకట్టలేనివని ఇక్కడ చదివిన వారు ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారని కలెక్టర్ తెలిపారు.

దుస్తులు సబ్బులు పంపిణీ చేసిన దాతలకు మంత్రి కలెక్టర్లు అభినందనలు తెలియజేశారు.

విద్యార్థినిలు ఆంగ్లంలో వజ్రోత్సవ వేడుకల నుద్దేశించి, భారత స్వాతంత్ర్య ఆనాటి ఉద్యమ చరిత్రను మంత్రి వారితో చెప్పించగా వారు చెప్పిన ఉపన్యాసాలు ఎందరినో ఆకర్షితులను చేశాయి.

ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో రమాదేవి, జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్,ఎంపీపీ చిన్న అంజయ్య, ఆర్డిఓ రమేష్ బాబు, సిడబ్ల్యూసీ చైర్ పర్సన్ నాగవాణి, మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య, కమిషనర్ గుండె బాబు, పట్టణ అభివృద్ధి కమిటీ చైర్మన్ పొనుగోటి సోమేశ్వర రావు, సర్పంచ్ ఉష ,ఎంపీటీసీ బత్తుల యాకయ్య తాసిల్దార్ రాఘవరెడ్డి, ఎంపీడీవో కుమార్ ప్రజా ప్రతినిధులు, అధికారులు, సూపర్వైజర్లు అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు, స్నేహాన్నివాస్ సిస్టర్స్,హెలెన్ నీలోఫర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఆస్పత్రులకు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో అద్భుతమైన సేవలు

**వేములవాడ ఏరియా ఆస్పత్రికి అవార్డురావడంఅభినందయం**

**వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా ప్రభుత్వ ఆస్పత్రిలో పండ్ల పంపిణీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్ బాబు**

రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 19: (నేటినిజం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలో కాయకల్ప అవార్డులలో రాష్ట్రంలోనే మొదటి స్థానం వేములవాడ 100 పడకల ఆసుపత్రికి రావడంఅభినందనీయమని వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్ బాబు అన్నారు. 75 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వజ్రోత్సవ వేడుకలలో భాగంగా శుక్రవారం వేములవాడ 100 పడకల ఆసుపత్రి లో పండ్లు, స్వీట్లు లను ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్ బాబు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 75వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా వజ్రోత్సవ వేడుకలను ఏర్పాటు చేసి రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేసి వారి ఆరోగ్యాన్ని కాపాడాలనే మంచి ఉద్దేశ్యంతో చేస్తున్న ముఖ్యమంత్రి కి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. మన వేములవాడ ఏరియా ఆసుపత్రి కి కాయకల్ప అవార్డు ప్రారంభించిన మొదటి సంవత్సరం రావడం చాలా అభినందనీయమైన అంశం అని ఆసుపత్రిలో సేవలు అందిస్తున్న డాక్టర్ లకు మరియు వారి సిబ్బందికి అభినందనలు తో పాటు కృతజ్ఞతలు తెలియజేశారు. రానున్న కాలంలో మరింత మంచి సేవలు అందించే విధంగా మంత్రి కేటీఆర్ ప్రజా ప్రతినిధులు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రామతీర్థం మాధవి , మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం హనుమాండ్లు , జెడ్.పి.టి.సీలు మ్యాకల రవి , యేష వాణి కౌన్సిలర్లు మా రాంకుమార్ , సిరిగి రి చందు ,బింగి మహేష్ ,కొఆప్షన్ సభ్యులు కట్కూరి శ్రీనివాస్ ,సర్వర్ బా బున్ ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఫోటోగ్రఫీ దినోత్సవం

ములుగు , ఆగష్టు 19: (నేటినిజం ప్రతినిధి): ఘనంగా ఫోటోగ్రఫీ దినోత్సవం ములుగు జిల్లా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా,ములుగు రామప్ప ఫోటోగ్రాఫర్ ఆధ్వర్యంలో డాగురే ఫోటోగ్రఫీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఫోటోగ్రాఫర్ యూనియన్ అధ్యక్షులు ములుగు జిల్లా రామప్ప ఫోటోగ్రాఫర్ అధ్యక్షులు కందుల రవీందర్. ఉమ్మడి వరంగల్ జిల్లా ఫోటోగ్రాఫర్ కార్యవర్గ సభ్యులు మాట్ల సంపత్. ములుగు ఫోటోగ్రాఫర్ మాట్ల బద్రి. మాట్ల రవి సుంచు రమేష్. సదానందం. రాజకుమార్. రామ్ కుమార్. డోలి శ్రీనివాస్. తదితర ఫోటోగ్రాఫర్ మిత్రులు పాల్గొని ములుగు జిల్లాలో ఘనంగా ఫోటోగ్రఫీ దే నిర్వహించుకుని అనంతరం హనుమకొండలో నిర్వహించినటువంటి కేఎస్ఆర్ గార్డెన్లో ఘనంగా ఫోటోగ్రాఫర్ దినోత్సవం వేడుకలు నిర్వహించుకున్న ఫోటోగ్రాఫర్లు

# ముస్తాబవుతున్న సంగం బ్యారేజీ.. త్వరలో ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు

అమరావతి, ఆగష్టు 19: పెన్నా నదిపై సంగం, నెల్లూరు బ్యారేజి పనులు శరవేగంగా పూర్తవుతున్నాయి. ఈ నెలాఖరు లేదా సెప్టెంబరు 15 లోపు సంగం బ్యారేజిని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభింపచేసేందుకు అధికార యంత్రాంగం ఏర్పాట్లు- చేస్తోంది. వీలైతే సంగం, నెల్లూరు బ్యారేజీలను కూడా ఒకే రోజు ప్రారంభించే అవకాశం ఉందని అధికారవర్గాల సమాచారం. బ్రిటీష్ హయాంలో సుమారు 100 ఏళ్ళ క్రితం నిర్మించిన రెండు బ్యారేజీలు శిథిలావస్థకు చేరుకోవటంతో వాటి స్థానంలో కొత్త బ్యారేజీల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. సంగం బ్యారేజి నిర్మాణంతో నెల్లూరు జిల్లాలో వెనుకబడిన ప్రాంతాల్లోని భూములకు సాగునీటి వసతి ఒనగూరుతుంది. సంగం బ్యారేజి కింద 3.85 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీటి సౌలభ్యం ఒనగూరుతుంది.

సంగం బ్యారేజీ గతంలో పూర్తిస్థాయిలో శిథిలావస్థకు చేరుకోవటంతో ఆయకట్టు- కనిష్ట స్థాయికి పడిపోయింది. కొన్ని వేల కుటు-ంబాల రైతులు సంగం బ్యారేజీ పునర్నిర్మాణం కోసం ఎంతోకాలంగా ఎదురుచూస్తున్నారు. ఆకస్మిక మరణానికి గురైన దివంగత మాజీ మంత్రి మేకపాటి గౌతంరెడ్డి సంగం బ్యారేజీ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారు. సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి తోడ్పాడుతో తాను మంత్రిగా ఉండగా బ్యారేజి పనులు శరవేగంగా పూర్తయ్యేందుకు పాటు-పడ్డారు. దీంతో ఆయన మరణానంతరం సంగం బ్యారేజీకి మేకపాటి గౌతంరెడ్డి పేరు పెడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు గెజిట్ నోటిఫికేషన్ కూడా విడుదలైంది. నిర్మాణ పనులు ముగింపు దశలో ఉన్న మేకపాటి గౌతంరెడ్డి సంగం బ్యారేజీని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి మేకపాటి గౌతంరెడ్డి సందర్శించారు.

మిగిలిపోయిన పనులను సత్వరం పూర్తి చేయాలనీ, అతి త్వరలోనే బ్యారేజిని సీఎం ప్రారంభించనున్నట్టు- ప్రకటించారు. సంగం బ్యారేజి నిర్మాణంలో గత నెల నుంచి వేగం పుంజుకున్న పది వేల క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ పనులు, 2.16 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి పనులు కూడా ముగింపు దశకు వచ్చాయి. బ్యారేజీ గేట్ల తయారీ పనులు కూడా వేగంగా కొనసాగుతుండగా దానికి అవసరమైన రూ. 145.51 కోట్ల విడుదలకు ఇటీ-వలనే ప్రభుత్వం ఆమోదం లభించింది. మొత్తం 85 గేట్లకు మోటార్లను అమర్చారు. బ్యారేజి నుంచి కుడివైపు కనుపూరు కాలువ, నెల్లూరు చెరువుకు నీటిని విడుదల చేసేందుకు అవసరమైన రెగ్యులేటర్లను బిగించటంతో పాటు- బ్యారేజి ఎడమ వైపు కనిగిరి రిజర్వాయర్, బెజవాడ పాపిరెడ్డి కాలువలకు నీటిని విడుదల చేసే పనులు కూడా పూర్తయ్యాయి.

కేవలం సాగునీటి సౌలభ్యానికే కాకుండా రాకపోకలకు కూడా బ్యారేజీ బాగా ఉపయోపడేలా తీర్చిదిద్దారు. మేకపాటి గౌతంరెడ్డి సంగం బ్యారేజిపై 7.5 మీటర్ల వెడల్పుతో 1,195 మీటర్ల పొడవున నిర్మించిన రోడ్డు వల్ల అనేక గ్రామాల మధ్య రాకపోకలు కూడా సులభతరం కానున్నాయి. సంగం బ్యారేజీతో సమానంగా పనులు కొనసాగుతున్నప్పటికీ నెల్లూరు బ్యారేజి పూర్తయ్యేందుకు మరికొంత సమయం పట్టవచ్చని అంచనా. 99,525 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణకు ఉపయోగపడే నెల్లూరు బ్యారేజి పనుల్లో ముగింపు దశ పనులను ప్రభుత్వం కొత్త కాంట్రాక్టర్ కు అప్పగించింది. మిగిలిపోయిన గేట్ల అమరిక, మట్టి, కాంక్రీట్ పనులను పూర్తి చేసేందుకు 113.36 కోట్ల అంచనా వ్యయంతో కొత్త కాంట్రాక్టర్ కు అప్పగించిన పనులను కూడా జలవనరుల మంత్రి రాంబాబు ఇటీవల సమీక్షించారు. పనులను వేగవంతం చేసి బ్యారేజి నిర్మాణాన్నిపూర్తి చేయాలని ఆదేశించారు.

# సీఎం కేసీఆర్‌కు అంతా శుభమే జరగాలి: దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు

యాదాద్రి, ఆగష్టు 19: దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ స్వామివారిని దర్శించారు. శుక్రవారం ఉదయం యాదగిరిగుట్టకు చేరుకున్న రాఘవేంద్ర రావు..

# వనపర్తిలో కొత్త కాలువల నిర్మాణానికి గ్రీన్‌సిగ్నల్.. సీఎంకు మంత్రి నిరంజన్ రెడ్డి ధన్యవాదాలు

వనపర్తి జిల్లా, ఆగష్టు 19: ఖాన్ చెరువు వరకు కొత్తకాలువ నిర్మాణానికి ప్రభుత్వం అనుమతినిచ్చింది. దీని కోసం రూ.18.66 కోట్లకు పరిపాలనా అనుమతులతో జీఓ 254 విడుదల చేసింది. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ప్యాకేజి 29 కింద సవాయిగూడెం, కిష్టగిరి, పెద్దగూడెం, దత్తాయిపల్లి, దావాజిపల్లి గ్రామాలలోని 5 వేల ఎకరాలకు సాగు నీరు అందనుంది.

కల్వకుర్తి ప్రధాన కాలువ (ప్యాకేజి 29) కింద డి8 డిస్ట్రిబ్యూటరీ కాలువలో భాగంగా నిర్మించిన ఎంజి 4 కాలువ పొడిగించాలని కూడా ప్రభుత్వం నిర్ణయించింది. వనపర్తి మండలంలోని పెద్దగూడెం ఖాన్ చెరువు వరకు 9.350 కిలోమీటర్ల నూతన కాలువ నిర్మాణం కోసం త్వరలోనే టెండర్లకు ఆహ్వానం పలుకుతారని సమాచారం.

కల్వకుర్తి ఎత్తిపోతల పథకం డీపీఆర్ తయారు చేసినప్పుడు వనపర్తి, ఘణపురం, పెద్దమందడి మండలాలను చేర్చలేదు. అందువల్ల ఈ ప్రాంతానికి నీటి కేటాయింపులు జరగలేదు. ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులుగా ఉన్న సమయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి.. ఇదే విషయాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లారు.

వనపర్తి నియోజకవర్గంలోని ప్రతి మండలానికి సాగునీరు అందించాలన్న ఉద్దేశంతో వనపర్తి, ఘణపురం, పెద్దమందడి, గోపాల్ పేట, రేవల్లి మండలాలను కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పరిధిలోకి తీసుకురావాలని ప్రతిపాదించారు. దాని ఫలితంగానే ఘణపురం బ్రాంచ్ కెనాల్ ద్వారా ఘణపురం మండలానికి, బుద్దారం బ్రాంచ్ కెనాల్ ద్వారా పెద్దమందడి మండలానికి, డిస్ట్రిబ్యూటరీ 5 ద్వారా రేవల్లి మండలానికి, డిస్ట్రిబ్యూటరీ 8 ద్వారా గోపాల్ పేట, వనపర్తి మండలాలకు సాగునీరు అందించడం జరుగుతున్నది. గతంలో ఎంజె 4 కాలువను గోప్లాపూర్, దావాజి పల్లి వరకు తవ్వి వదిలేశారు. వనపర్తి మండలానికి సాగునీరు తేవాలని కాలువ పొడవును 16.40 కిలోమీటరు నుండి మరో 9.350 కిలోమీటర్లు పెంచనున్నారు. కొత్త కాలువ ద్వారా మరో 5 వేల ఎకరాల ఆయకట్టు సాగులోకి రానుండడంతో పాటు దాదాపు 10 చెరువులకు సాగునీరు అందనున్నది. తాజా ఉత్తర్వులతో వనపర్తి మండలం మొత్తం సాగునీటితో సస్యశ్యామలం కానున్నది. నూతన కాలువ నిర్మాణానికి రూ.18.66 కోట్లకు అనుమతి ఇచ్చినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన ములుగు జిల్లా తెరాస సీనియర్ నాయకులు

ములుగు , ఆగష్టు 19: (నేటినిజం ప్రతినిధి): నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన ములుగు జిల్లా తెరాస సీనియర్ నాయకులు శ్రీ పోరిక గోవిందు నాయక్ గారు, ములుగు పట్టణ నాయకులు, ప్రముఖులు.

ములుగు పట్టణ ప్రముఖులు,వ్యాపారస్తులు శ్రీ దుబాసి రమేష్ గారి కుమారుడు పృధ్వీరాజ్ వివాహ విందు కార్యక్రమం.

ఈ రోజు గుడే పాడ్ బొఖీ గార్డెన్ లో జరగగా ఈ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసారు.

ఈ వివాహ విందు కార్యక్రమన్నికి ములుగు మాజీ సర్పంచ్ శ్రీ జలగం మోహన్ రావు గారు, ములుగు జిల్లా తెరాస సీనియర్ నాయకులు శ్రీ కాకి పురుషోత్తం గారు, శ్రీ గట్ల శ్రీనివాస రెడ్డి గారు, శ్రీ మేడారం ట్రస్టు బోర్డు డైరెక్టర్ శ్రీ సాని కొమ్ము అది రెడ్డి గారు, అధికార ప్రతినిధి శ్రీ ముడుతన పెల్లి మోహన్ గారూ, దొంతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి గారు, బైకని ఓదెలు గారు, పెట్టేం మలికార్జున్ గారు, గోవిందారావు పేట్ నాయకులు శ్రీ మధుసూదన్ రెడ్డి గారు, బల్గురి నవీన్ గార్లు, మరియు

ములుగు పట్టణన్నికి చెందిన శ్రీ పోరిక మోహన్ లాల్ గార్లు పాల్గొన్నారు

# బర్డ్ ఆసుపత్రిలో ఓపి కోసం మొబైల్

తిరుపతి , ఆగష్టు 19: బర్డ్ ఆసుపత్రిలో ముందస్తుగా ఓపి బుక్ చేసుకోవడానికి మొబైల్ అప్లికేషన్‌ను రోగులకు అందుబాటులోకి తీసుకురావాలని టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి అధికారులను ఆదేశించారు. తిరుపతి బర్డ్ ఆస్పత్రి నిర్వహణపై ఈవో సమీక్ష నిర్వహించారు. దేశ వ్యాప్తం గా వివిధ ప్రాంతాల నుంచి వచ్చే రోగులకు ఎంతో నాణ్యమైన వైద్య సేవలు బర్డ్ ఆసుపత్రిలో అందిస్తున్నట్లు చెప్పారు. అయితే ఓపి ముందస్తుగా బుక్ చేసుకోవడానికి మొబైల్ అప్లికేషన్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు.

స్టేట్ ఆఫ్ ద ఆర్ట్ పద్ధతిలో బర్డ్ ఆసుపత్రిలోని ల్యాబ్‌లను అభివృద్ధి చేయాలని, ల్యాబ్‌లకు అవసరమైన అత్యాధునిక యంత్ర పరికరాలను టెండర్ల ద్వారా కొనుగోలు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రోగులకు అందుతున్న భోజనం నాణ్యత మరింత మెరుగ్గా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.

బర్డ్ ఆసుపత్రిలో సెంట్రల్ యూపిస్ ఏర్పాటు చేయాలని, ఆటోమేషన్ ఆఫ్ ల్యాబ్ రిపోర్ట్స్ అందించే పనులు పూర్తి చేయాలన్నారు. ల్యాబ్ మెటీరియల్స్, బ్లడ్ బ్యాంక్‌కు సంబంధించిన యంత్ర పరికరాలు తదితరాలను టెండర్ ద్వారా ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు.

ఫుల్లీ ఆటో మేటెడ్ బయో కెమిస్ట్రీ మిషన్ ప్రారంభం

తిరుపతికి చెందిన శ్రీ సాయి పవిత్ర మెడికల్ సర్వీసెస్ అధినేత కటారు సుబ్రహ్మణ్యం బహూకరించిన ఐదు లక్షల విలువ చేసే ఫుల్లీ ఆటో మేటెడ్ బయో కెమిస్ట్రీ మిషన్‌ను ఈవో ప్రారంభించారు. అంతకుముందు ఈవో ఎస్వీ ఆయుర్వేద ఆసుపత్రి విద్యార్థునుల హాస్టల్‌ను సందర్శించారు. ఆయుర్వేద ఆసుపత్రిలోని చిన్నపిల్లల వార్డులో చికిత్స పొందుతున్న పిల్లలతో ఆయన మాట్లాడి, వారికి అందుతున్న వైద్య సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు.

# కరోనా మహమ్మారి పర్యాటకం, ఆతిథ్య రంగాలపై పెను ప్రభావం

న్యూఢిల్లీ, ఆగష్టు 19: కరోనానంతర పరిస్థితుల్లో పర్యాటకం, ఆతిథ్యం, సంబంధిత రంగాలను ఆదుకునేందుకు ఈసీఎల్జీఎస్ ఇప్పటికే అందుబాటులో ఉన్న సంగతి తెలిసిందే. ఈ పథకంలో భాగంగా రూ.50వేల కోట్ల అదనపు నిధులతో ఈ రంగాలను ఆదుకునేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నేతృత్వంలో సమావేశమైన కేంద్ర కేబినెట్ ఈసీఎల్‌జీఎస్ పథకానికి రూ.50వేల కోట్ల నిధులను అదనంగా కేటాయించి రూ. 4.5 నుండి రూ. 5 లక్షల కోట్లకు పెంచాలని నిర్ణయం తీసుకుంది. కరోనానంతర పరిస్థితుల్లో ఇబ్బందుల్లో ఉన్న ఆతిథ్య, పర్యాటక రంగాలను మరింతగా ఆదుకునేందుకు ఈ నిర్ణయం తీసుకుంది.

కరోనా మహమ్మారి పర్యాటకం, ఆతిథ్య రంగాలపై పెను ప్రభావాన్ని చూపించింది. ఈ నేపథ్యంలో ఈ రంగాలను ఆదుకునేందుకు అత్యవసర రుణసదుపాయ హామీ పథకం (ఈసీఎల్‌జీఎస్)నికి రూ.50వేల కోట్ల నిధులను అదనంగా కేటాయించి రూ. 4.5 నుండి రూ. 5 లక్షల కోట్లకు పెంచడం జరిగింది. పర్యాటక, ఆతిథ్య రంగాలు ఇప్పుడిప్పుడే కరోనానుంచి కోలుకుంటున్న నేపథ్యంలో ఈ నిర్ణయం వారికి చాలా ఉపయుక్తం అవుతుంది. ఈ నిర్ణయాన్ని మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నట్లు కేంద్ర పర్యాటక, సాంస్కృతిక , ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి తెలిపారు.

పర్యాటక రంగాన్ని ఆదుకోవడం ద్వారా దీనికి సంబంధించిన ఉద్యోగాలను కాపాడటంతోపాటు వ్యాపారస్తులకు మేలు జరగాలన్న లక్ష్యంతో మోదీ ప్రభుత్వం తక్షణ ఉపశమన చర్యలు తీసుకుంటోంది. పర్యాటక రంగంలో సుస్థిర పురోగతి, ఎకో టూరిజాన్ని ప్రోత్సహించడంతో పాటు భవిష్యత్తులో పర్యాటక రంగం ఉండాల్సిన అంశాలపై ప్రయత్నాలు జరుగుతున్నాయి.

కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ద్వారా సంబంధిత రంగంలో అదనపు రుణాలు అందించేందుకు రుణ సంస్థలు రూ.50 వేల కోట్ల అదనపు క్రెడిట్ ఇచ్చేందుకు అవసరమైన ప్రోత్సాహం అందుతుంది. తద్వారా ఈ వ్యాపార సంస్థలు తమ నిర్వహణ బాధ్యతలను తీర్చుకోవడానికి, వ్యాపారాలను కొనసాగించడానికి వీలు కల్పించేలా.. దాదాపు రూ. 3.67 లక్షల కోట్లు ఈసీఎల్ జీఎస్ పథకం కింద ఆగస్టు 5, 2022 వ తేదీన మంజూరు చేయడం జరిగింది.

దేశ ఆర్థికాభివృద్ధిలో పర్యాటక, ఆతిథ్య రంగాలు కీలకమైన పాత్ర పోషిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఈ రంగాలను పునరుద్ధరించడం ద్వారా ఆర్థిక వ్యవస్థను తిరిగి గాడిన పెట్టేందుకు పరిశ్రమ, ఇందులోని భాగస్వామ్య పక్షాలతో కేంద్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు చర్చలు జరుపుతోంది. 31 మార్చి 2023 వరకు ఈసీఎల్‌జీఎస్ ను పొడగిస్తూ నిర్ణయం తీసుకున్నందుకు ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. హోటళ్లు, రెస్టారెంట్లు, మ్యారేజ్ హాళ్లు, ట్రావెల్ ఏజెంట్లు, టూర్ ఆపరేటర్లు, అడ్వెంచర్, చారిత్రక కట్టడాల నిర్వాహకులు, స్పా క్లినిక్స్, బ్యూటీ సెలూన్లు, మోటార్ వెహికల్ అగ్రిగేటర్లు, సినిమా హాళ్లు, స్విమ్మింగ్ పూల్స్, ఎంటర్‌టైన్‌మెంట్ పార్క్స్, థియేటర్లు, బార్లు, ఆడిటోరియంలు, యోగా ఇనిస్టిట్యూట్స్, జిమ్నాజియంలు, ఇతర ఫిట్ నెస్ సెంటర్లు, కేటరింగ్ నిర్వాహకులు మొదలైన ఆతిథ్య రంగంలోని వ్యాపారస్తులు/ఎంఎస్ఎంఈలకు రుణ సదుపాయ అర్హత ఉంటుంది.

కరోనానంతర పరిస్థితుల్లో ఇతర రంగాలు త్వరగానే తిరిగి పుంజుకున్నాయి. కానీ ఆతిథ్య, పర్యాటక రంగాలు అనుకున్నట్లుగా కోలుకోలేకపోయాయి. ఈ రంగాల్లోనే అధిక ఉపాధి అవకాశాలుండటం, దేశ ఆర్థిక వ్యవస్థలో ఈ రంగాల ప్రత్యక్ష ప్రభావం కారణంగా వీటిని ఆదుకోవాల్సిన అవసరం చాలా ఉంది. అందుకే ఈ రంగాల్లో సుస్థిరాభివృద్ధిని తీసుకొచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం నిరంతరం ప్రయత్నిస్తూనే ఉంది. ఇందులో భాగంగానే వీటిని ఆదుకునేందుకు అదనపు రుణ మొత్తాన్ని పెంచేందుకు కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయం హర్షదాయకం.

# మణిపూర్‌లోని ఇన్‌స్పెక్టర్ జనరల్ అస్సాం రైఫిల్స్ (సౌత్) హెడ్‌క్వార్టర్స్ వద్ద సైనికులతో మాట్లాడిన రక్షణ శాఖ మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్

న్యూఢిల్లీ, ఆగష్టు 19: మణిపూర్ లోని మంత్రిపుఖ్రీ ఇన్‌స్పెక్టర్ జనరల్ అస్సాం రైఫిల్స్ (సౌత్) హెడ్‌క్వార్టర్స్ ని రక్షణ శాఖ మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్ 2022 ఆగష్టు 19 న సందర్శించారు. అస్సాం రైఫిల్స్, రెడ్ షీల్డ్ డివిజన్ కి చెందిన సైనికులతో శ్రీ రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడారు. శ్రీ రాజ్‌నాథ్ సింగ్ పాటు ఆర్మీ స్టాఫ్ చీఫ్ జనరల్ మనోజ్ పాండే, ఉ నాఅ-తిని-అ ఈస్టర్న్ కమాండ్ లెఫ్టినెంట్ జనరల్ ఆర్పీ కలిత మరియు జీఓసి స్నియర్ కార్ప్స్ లెఫ్టినెంట్ జనరల్ ఆర్సీ తివారీ, ఆర్మీ మరియు అస్సాం రైఫిల్స్ ఇతర సీనియర్ అధికారులు ఉన్నారు. ఈ పర్యటన సందర్భంగా ఈ ప్రాంతంలో శాంతి మరియు ప్రశాంతతను కాపాడేందుకు ఇండో-మయన్మార్ సరిహద్దు లో తిరుగుబాటు వ్యతిరేక చర్యలతో పాటు సరిహద్దు నిర్వహణ కార్యకలాపాల గురించి రక్షణ శాఖ మంత్రికి అధికారులు వివరించారు.

సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడిన శ్రీ రాజ్‌నాథ్ సింగ్ క్లిష్ట భౌగోళిక పరిస్థితులు, ప్రతికూల వాతావరణ పరిస్థితుల రూపంలో ఎదురవుతున్న సవాళ్లను అధిగమించి సైనికులు మణిపూర్‌లో భద్రతా పరిస్థితిని మెరుగుపరచడంలో విజయం సాధించారని శ్రీ రాజ్‌నాథ్ సింగ్ ప్రశంసించారు. అధికారులు మరియు సైనికులు ధైర్యంగా మరియు దృఢ నిశ్చయంతో విధులు నిర్వర్తిస్తున్నారని అన్నారు. భారత సైన్యం మరియు అస్సాం రైఫిల్స్ దళాల మధ్య నిలబడటం గర్వంగా ఉందని ఆయన అన్నారు. 1971 యుద్ధ సమయంలో ఏర్పడిన రెడ్ షీల్డ్ డివిజన్ శ్రీలంకలో ఐపికేఎఫ్ కార్యకలాపాల్లో విశేష సేవలు అందించిందని రక్షణ మంత్రి పేర్కొన్నారు. ప్రస్తుతం రెడ్ షీల్డ్ డివిజన్ సిబ్బంది అంకితభావంతో తమ విధులు నిర్వర్తిస్తున్నారని రక్షణ మంత్రి ప్రశంసించారు. అంతర్గత భద్రత, ఇండో-మయన్మార్ సరిహద్దులు రక్షించడం మరియు ఈశాన్య ప్రాంతాలను జాతీయ స్రవంతిలోకి తీసుకురావడంలో గత ఏడు దశాబ్దాలలో అస్సాం రైఫిల్స్ అద్భుతమైన కీలక పాత్ర పోషించిందని ఆయన ప్రశంసించారు. "ఈ కారణంగా, మీరు 'ఈశాన్య ప్రజల స్నేహితులు' మరియు 'ఈశాన్య ప్రాంత రక్షకులుగా గుర్తింపు పొందారు " అని శ్రీ రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. సరిహద్దులు సురక్షితంగా ఉన్నప్పుడు మాత్రమే దేశం సంపూర్ణ సామర్థ్యాన్ని సాధిస్తుందని శ్రీ రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. అచంచలమైన అంకితభావంతో విధులు నిర్వర్తించి జాతీయ జెండా గౌరవాన్ని ఉన్నతిని రక్షించాలని శ్రీ రాజ్‌నాథ్ సింగ్ బలగాలను ఉద్బోధించారు. రెడ్ షీల్డ్ విభాగం మరియు అస్సాం రైఫిల్స్‌కు చెందిన 1,000 కంటే ఎక్కువ మంది సైనికులు రక్షణ మంత్రి నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు

# నభూతో నభవిష్యత్ అనేలా పువ్వాడ వారి పెళ్లి సందడి..

**- అబ్బురపరిచే విధంగా ఏర్పాట్లు**

**- హైదరాబాద్ శంషాబాద్ విమానాశ్రయంలో పండుగ వాతావరణం**

**- పోలీసు అధికారులతో కలిసి ఏర్పాట్లును పరిశీలించిన మంత్రి పువ్వాడ అజయ్**

ఖమ్మం, ఆగష్టు 19: (నేటినిజం ప్రతినిధి): రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తనదైన శైలిలో తన కుమారుడి వివాహానికి భారీ ఏర్పాట్లు చేయిస్తున్నారు. ఈనెల 20న రాత్రి 8:30 గంటలకు పువ్వాడ తనయుడి వివాహం శంషాబాద్ విమానాశ్రయంలో అంగరంగ వైభవంగా జరగనుంది. ఇతర దేశాల నుంచి అలంకరణ సామగ్రి సేకరించి అల్ హంబర ప్యాలెస్ ను తలపించేలా భారీ సెట్టింగ్ ను ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నారు. దేశ,విదేశీ అతిథులు వచ్చే అందుకు అణువుగా శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో పెళ్లి సందడి చేస్తున్నారు పువ్వాడ వారు. పువ్వాడ వారు ఎప్పుడు చేసిన ప్రత్యేక రీతిలో ఏర్పాట్లు చేయడంలో రాటు తేలారు అని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు. పువ్వాడ తనయుడి వివాహానికి రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మాజీ ముఖ్యమంత్రులు, సినీ ప్రముఖులు, జాతీయ నాయకులు, మంత్రులు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అతిరథ మహారథులు హాజరుకానున్నారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పోలీసు ఉన్నతాధికారులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ నేపథ్యంలో మినిస్టర్స్ క్వార్టర్స్ లో సైతం ఆకర్షణగా భారీ కటౌట్లను ఏర్పాటు చేశారు. ఇప్పటికే ఖమ్మం వ్యాప్తంగా పువ్వాడ కానుకతో పాటు ఆహ్వాన పత్రికను ప్రజలకు అందజేశారు.

# స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను నిరంతరం స్మరించుకోవాలి : మంత్రి కొప్పుల

కరీంనగర్ , ఆగష్టు 19: (నేటినిజం ప్రతినిధి): తల్లీబిడ్డల క్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. శుక్రవారం స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలోని మాతా శిశు సంరక్షణ కేంద్రంలో జడ్పీ చైర్మన్, జిల్లా కలెక్టర్, పెద్దపల్లి ఎమ్మెల్యే తో కలిసి రోగులకు, బాలింతలకు పండ్లు పంపిణీ చేశారు.

మాతా శిశు సంరక్షణ కేంద్రంలోని వార్డుల్లో కలియతిరిగి అందుతున్న వైద్య సేవలపై బాలింతలను అడిగి తెలుసుకున్నరు. ప్రభుత్వ ఆసుపత్రికి పెద్ద ఎత్తున వస్తున్న పేషెంట్లకు అందిస్తున్న సేవలపై డాక్టర్లతో మాట్లాడి తీసుకోవలసిన చర్యలపై పలు సూచనలు చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వ ఆసుపత్రులలో గణనీయంగా ప్రసవాల సంఖ్య పెంచామని, ప్రైవేట్ ఆస్పత్రులకు దీటుగా ఉత్తమ సేవలను ప్రజలకు అందిస్తున్నామని మంత్రి తెలిపారు. సాధారణ ప్రసవాల సంఖ్య పెంచేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు ప్రజలు సహకరించాలని, అత్యవసరమైతేనే సిజేరియన్ ఆపరేషన్లు చేయించుకోవాలని మంత్రి సూచించారు. మాతా శిశు సంరక్షణ కేంద్రంలోని వైద్య సేవల పట్ల ఇక్కడి బాలింతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. సీఎం కేసీఆర్ పిలుపుమేరకు జిల్లాలో వజ్రోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. దేశానికి స్వాతంత్ర్యం సాధించడం కోసం అనేక మంది మహనీయులు ప్రాణాలు లెక్కచేయకుండా వీరోచిత పోరాటం చేశారని, ఆ పోరాట ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం లభించిందని మంత్రి తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుల గొప్పతనం ప్రస్తుత తరంలోని యువతకు తెలియజేసే విధంగా దేశ స్వాతంత్రం పోరాటంలో కీలక పాత్ర పోషించిన గాంధీ చిత్రాన్ని విద్యార్థులకు ఉచితంగా ప్రదర్శిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ, జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధు, పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వాసుదేవ రెడ్డి, వైద్యులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నుండి టీఆర్ఎస్‌లోకి చేరికలు

నల్లగొండ, ఆగష్టు 19: నారాయణపూర్ మండలం మల్లారెడ్డిగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువరు నేతలు టీఆర్ఎస్ గూటికి చేరారు. ఇక్కడి వార్డు మెంబర్ సిరిపంగి శివలీల నరసింహ, లింగస్వామి,కృష్ణ గిరి, ఫకీరు, రాజు తదితర నాయకులు.. కేసీఆర్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై గులాబీ కండువా కప్పుకున్నారు. శుక్రవారం నాడు తుంగతుర్తి శాసనసభ్యులు డా.గాదరి కిశోర్ కుమార్ సమక్షంలో వీకంతా టీఆర్ఎస్ పార్టీలోకి చేరారు.

నూతనంగా టీఆర్ఎస్‌లో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పిన ఎమ్మెల్యే.. సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమ భరత్ కుమార్, రాష్ట్ర ఉన్నత విద్యా మండలి సభ్యులు ఒంటెద్దు నరసింహ రెడ్డి, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నంద్యాల దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్వరాజ్- భారత్ కే స్వతంత్రత సంగ్రామ్ కీ సమగ్ర గాథ

న్యూఢిల్లీ, ఆగష్టు 19: దేశం 75వ స్వాతంత్ర్య వార్షికోత్సవం జరుపుకుంటున్న నేపథ్యంలో 'స్వాతంత్ర్య అమృత మహోత్సవం'లో భాగంగా సమాచార-ప్రసార మంత్రిత్వ శాఖ వివిధ కార్యక్రమాలు చేపట్టింది. ఈ మేరకు స్వరాజ్య సముపార్జన దిశగా దేశం సాగించిన పయనాన్ని ప్రముఖంగా ప్రదర్శిస్తూ 'స్వరాజ్ - భారత్ కే స్వతంత్రత సంగ్రామ్ కీ సమగ్ర గాథ' అనే మెగా సీరియల్‌ని దూరదర్శన్ నిర్మించింది. ఈ సీరియల్ ని తెలుగులో ఆగస్టు 20 నుంచి దూరదర్శన్ విజయవాడ కేంద్రం తమ ఛానల్ 'దూరదర్శన్ సప్తగిరి'లో ప్రసారం చేస్తుంది. దూరదర్శన్ విజయవాడ కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ జనరల్ శ్రీ. డి. రంగనాథం, డిప్యూటీ డైరెక్టర్ పాముల రత్నాకర్ ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ మేరకు వారు గురువారం విజయవాడలోని 'దూరదర్శన్ కేంద్రం కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. స్వాతంత్ర్య సముపార్జన కోసం మన పెద్దలు చేసిన త్యాగాలను కృతజ్ఞతతో స్మరించుకోవడమే ఈ సీరియల్ ప్రధానోద్దేశమని రంగనాథం ఈ సందర్భంగా చెప్పారు. మొత్తం 75 భాగాలుగా రూపొందించిన ఈ మెగా సీరియల్ ప్రాంతీయ భాషలో ఆగస్టు 20 నుంచి ప్రతి శనివారం రాత్రి 8 గంటలకు ప్రసారమవుతుందని తెలిపారు. అలాగే ఆదివారం రాత్రి 09:30 నుంచి 10:30 గంటలదాకా; బుధ, శుక్రవారాల్లో ఉదయం 11:00-12:00 గంటల మధ్య పునఃప్రసారం అవుతుందని వివరించారు. స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్న యోధులతోపాటు నాటి పోరాటంలో భాగస్వాములైన అజ్ఞాత వీరుల త్యాగాలను ఈ సీరియల్ ప్రముఖంగా ప్రస్తావిస్తుందని పేర్కొన్నారు.

ఈ సీరియల్ ఆంగ్లంలోనే కాకుండా తెలుగు సహా తమిళ, కన్నడ, మలయాళ, మరాఠీ, గుజరాతీ, బెంగాలీ, ఒడియా, అస్సామీ తదితర ఎనిమిది ప్రాంతీయ భాషలలోకి తర్జుమా చేయడం జరిగింది. ఇది ఆగస్టు 20 నుంచి ఆల్ ఇండియా రేడియోలో ప్రతి శనివారం ఉదయం 11:00 గంటలకు ప్రసారం అవ్వనుంది. గౌరవనీయ ప్రధానమంత్రి నిన్న న్యూఢిల్లీలోని పార్లమెంట్ లైబ్రరీ ఆడిటోరియంలో కేంద్ర మంత్రిమండలి సభ్యులు, దూరదర్శన్-ఐఐఎస్ అధికారులతో కలిసి ఈ సీరియల్ తొలి భాగాన్ని తిలకించారు. అంతకుముందు ఆగస్టు మొదటి వారంలో కేంద్ర గృహ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ అమిత్ షా ఈ సీరియల్‌ను ప్రారంభించగా, సమాచార-ప్రసార శాఖ మంత్రి శ్రీ అనురాగ్ సింగ్ ఠాకూర్, సహాయమంత్రి డాక్టర్ ఎల్.మురుగన్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

'స్వరాజ్- భారత్ కే స్వతంత్రత సంగ్రామ్ కీ సమగ్ర గాథ' భారతదేశంలో వాస్కో-డగామా అడుగుపెట్టిన 15వ శతాబ్దం నుంచి భారత స్వాతంత్ర్య పోరాట అద్భుత చరిత్రను వివరించే 75 భాగాల మెగా సీరియల్. స్వాతంత్ర్య పోరాటంలో అలుపెరుగని పోరాటం చేసిన అజ్ఞాత వీరుల జీవితాలు, త్యాగాలకు సంబంధించిన భారతీయ చరిత్రలోని అనేక అంశాలను ఈ సీరియల్ ప్రదర్శిస్తుంది. డాక్యుమెంట్-డ్రామా రూపంలో సమర్పిస్తున్న ఈ సీరియల్ నిర్మాణానికి ప్రముఖ చరిత్రకారుల బృందం లోతుగా శోధించింది. ప్రముఖ సినీ నటుడు మనోజ్ జోషి ఈ సీరియల్ వ్యాఖ్యాతగా (సూత్రధారి) అద్భుతమైన పాత్ర పోషిస్తున్నారు. ఇది అత్యున్నత నాణ్యతతో నిర్మితమైన సీరియల్ మాత్రమేగాక కనువిందు చేసేదిగానూ ఉంటుందని ఈ బృందం హామీ ఇచ్చింది.

ఈ సీరియల్‌లో పొందుపరచిన ఛాయాచిత్రాలు, చలనచిత్రాలు, మౌఖిక చరిత్రలు, వ్యక్తిగత జ్ఞాపకాలు, ఆత్మకథలు, జీవిత చరిత్రలు, బహుభాషా ప్రాంతీయ సాహిత్యంపై చర్చ వంటివి దీనికిముందు పెద్దగా శోధించిన దాఖలాలు లేవు. ఫలితంగా వీటిలో అనేక అంశాల గురించి ప్రజలకు ఇప్పటివరకు తెలియలేదరు. అటువంటి అంశాలు, చిహ్నాలు, ఈవెంట్‌లు, సంస్థల గురించి దృశ్య-శ్రవణ రూపంలో 'స్వరాజ్యం కోసం శోధన' పేరిట సమగ్ర చట్రం కింద సమీకృతం చేసి అత్యుత్తమ నాణ్యతతో కూడిన 75 భాగాల సీరియల్ రూపంలో ప్రజల వద్దకు తీసుకురావడం జరిగింది. భారతదేశంలో 'స్వరాజ్యం'పై శోధన, నిర్ధారణను బుల్లితెరపై చారిత్రక వివరణతో ప్రదర్శించేలా ఈ కథనం రూపొందించడం జరిగింది. జాతీయ, అంతర్జాతీయ ప్రేక్షకులు భారతదేశ స్ఫూర్తిని సరికొత్త, వినూత్న దృక్పథంతో అర్థం చేసుకునే విధంగా ఇది తోడ్పడుతుంది. అదే సమయంలో స్మరించదగిన త్యాగాలు చేసినా గుర్తింపు దక్కని అనేకమందికి స్వాతంత్ర్య యోధులకు ఇది గుర్తింపును తెచ్చిపెడుతుంది. 'స్వరాజ్' దూరదర్శన్‌కు ఒక ఐతిహాసిక సీరియల్ కాగలదు. ఇది భారతదేశ ఘనమైన చరిత్రను ప్రజలకు తెలియపరచడం ద్వారా ముఖ్యంగా యువతలో స్ఫూర్తిని పెంచి తద్వారా స్వాంతత్ర్య సంగ్రామ స్ఫూర్తిని వారిలో పెంపొందించనుంది.

దూరదర్శన్ తన ప్రాంతీయ ఛానెళ్లను పునరుద్ధరణకు యోచిస్తోంది. ఈ మేరకు

# 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్'

## భారత స్వాతంత్ర్యోద్యమం దేశానికి స్వాతంత్ర్యం సాధించి 75 సంవత్సారాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భాన

*(నిన్నటి సంచిక తరువాయి 6వ భాగం)*

### భారతదేశ స్వాతంత్ర్యోద్యమం గురించి ప్రస్థావన

భారతదేశానికి స్వాతంత్ర్యం లభించి 75 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌కు కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల ఇచ్చిన పిలుపు మేరకు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్' అంటే.... ఆజాదీ అంటే స్వేచ్ఛ.. అమృత్ అంటే అజరామరం. మహోత్సవ్ అంటే అతిపెద్ద సంరంభం.. 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్' అంటే అజరామరమైన స్వేచ్ఛా స్వాతంత్ర్యాల సంరంభం అని అర్థం. రెండు వందల ఏళ్ల పాటు మన దేశాన్ని పాలించిన బ్రిటిష్ వలస పాలకులకు వ్యతిరేకంగా, స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం సాగిన ఉద్యమమే జాతీయోద్యమం, స్వాతంత్ర్యోద్యమం. భారత జాతి, బ్రిటిష్ పాలకుల దాస్య శృంఖలాల నుంచి విముక్తి కోసం ఎందరో మహానుభావులు, తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా త్యాగం చేసిన ఫలితమే 1947 ఆగష్టు 15 తేది నుండి దేశానికి స్వరాజ్యం సిద్ధించి, నేడు భారతదేశం అగ్రరాజ్యాల జాబితాలో అభివృద్ధి పథంలో ముందుకు దూసుకు వెళుతోంది. నాడు ఉద్యమించిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగఫలితమే నేడు అనుభవిస్తున్న సేచ్ఛా స్వాతంత్ర్యాల ఫలం, ఆనాడు ఉద్యమించిన స్వాతంత్ర్య సంగ్రామ యోధులను స్మరించి, ఘన నివాళులర్పిస్తూ, గత కాలపు చరిత్రలోకి వెళితే...

### అంతిమ ఘట్టం యుద్ధం, క్విట్ ఇండియా, ఐ.ఎన్.ఎ, యుద్ధానంతర తిరుగుబాట్లు

భారతదేశం మెత్తంమీద భారతీయులు రెండవ ప్రపంచయుద్ధంలో విభజింప బడ్డారు. ఎన్నికైన భారత ప్రతినిధులను సంప్రధించకుండా ఏక పక్షంగా బ్రిటిష్ వైస్రాయి భారతదేశం మిత్ర రాజ్యాల తరుపున యుద్ధాలోకి దుమికిందని ప్రకటించటంతో నిరసనగా మెత్తం కాంగ్రెస్ నాయకత్వం స్థానిక ప్రభుత్వ సంస్థలనుండి వైదొలిగింది. అయితే బ్రిటిష్ వారికి యుద్ధంలో సహాయ పడాలని చాలామంది భావించారు. 2,05,000 మంది పరివారంతో యుద్ధంలో పాల్గొన్న పెద్ద సైన్యాలలో ఒకటైన భారత బ్రిటిష్ సైన్యం ఇందుకు నిదర్శనం. బ్రిటన్ కొరకు జరిగిన పోరు సమయంలో గాంధీ సహాయ పెద్ద యెత్తున సహాయ నిరాకరణానికి పిలుపునివ్వాలని ఇంటా బైటా వచ్చిన వత్తిడులను తాను బ్రిటన్ శిథిలాల నుండి భారత స్వాతంత్ర్యయాన్ని కాంక్షించటంలేదంటూ వ్యతిరేకించారు. అయితే యుద్ధంలో మారిన జాతకాలకు అనుగుణంగా వచ్చిన రెండు ఉద్యమాలు వంద సంవత్సరాల భారత స్వతంత్ర ఉద్యమాన్ని పతాక ఘట్టానికి తీసుకు వెళ్ళాయి. దీనిలో మొదటిది నేతాజీ సుభాస్ చంద్ర బోస్ నేతృత్వంలో అజాద్ హింద్ ఉద్యమం ప్రపంచ యుద్ధం మొదటి అంకంలో ప్రారంభమై, అంక్షరాజ్యాల సహకారాన్ని అర్థించింది. రెండవది 1942లో యుద్ధానంతరం అధికార బదిలీకి భారత నాయకత్వంతో ఏకాభిప్రాయానికి రావటానికి జరిగిన క్రిప్స్ రాయబారం విఫలమవటంతో ప్రారంభమైనది

### భారత జాతీయ సైన్యం

ఏకపక్షంగా జరిగిన భారత యుద్ధ ప్రవేశాన్ని 1937, 1939 లలో రెండు సార్లు కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికైన సుభాస్ చంద్ర బోస్ తీవ్రంగా వ్యతిరేకించాడు. యుద్ధంలో పాల్గొనటానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ మద్దత్తుకు గట్టి ప్రయత్నం చేసి కాంగ్రెస్ నుండి బయటకి వచ్చి ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ అనే నూతన పక్షాన్ని స్థాపించారు. యుద్ధం విరుచుకు పడటంతో బ్రిటిష్ ప్రభుత్వం అతనిని 1940లో కలకత్తాలో గృహ నిర్భందం చేసింది. ఐరోపా, ఆసియాలో యుద్ధం తీవ్రరూపం దాల్చిన సమయంలో సుభాస్ చంద్ర బోస్ తప్పించుకుని భారత జాతీయ సైన్యాన్ని సమీకరించి బ్రిటిష్ సృంఖలాల పై పోరాడటానికి అంక్ష రాజ్యాల సహకారాన్ని కోరుటకు ఆఫఘనిస్తాన్ మీదగా జర్మనీ చేరుకున్నారు. అచ్చట రొమ్మెల్ యొక్క పట్టుబడిన భారత బ్రిటిష్ సిపాయిలతో స్వతంత్ర పటాలాన్ని సమకూర్చాడు. ఇదే ఫ్రీ ఇండియన్ లీజన్గా పేరొందింది. భారత విముక్తి సైన్యాన్ని స్థాపించి బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడాలని మొలకెత్తుతున్న బోస్ కలలనుండి ఈ స్వతంత్ర పటాలం ఉద్భవించింది. అయితే ఐరోపాలో మారుతున్న యుద్ధ పరిణామాల కారణంగా బోస్ జపాన్ చేరి జపాన్ ఆక్రమిత ఈశాన్య ఆసియా నుండి ప్రవాస స్వతంత్ర భారత ప్రభుత్వాన్ని ప్రతిష్ఠించి జపాన్ వారి సహకారంతో భారత జాతీయ సైన్యాన్ని స్థాపించారు. పోరాట శక్తిగా భారతదేశం చేరి ప్రజలలో తీవ్ర బ్రిటిష్ వారిపై వ్యతిరేకతను పెంచి భారత సైనికులను తిరుగుబాటుకు ప్రేరేపించి బ్రిటిష్ పాలనను అంతమొందించటం దాని ముఖ్య ఉద్దేశం. ఐ.ఎన్.ఎ అప్పటికి భారత బ్రిటిష్ సైన్యంతో కలసిన మిత్రరాజ్యాల మిత్రరాజ్యాల బలగాలతో జపాన్ వారి 15వ దళంతో కలిసి బర్మా, అస్సాం అడవులలో పోరాటం చేసి ఇంఫాల్, కోహిమా లను చేజిక్కించుకో వలిసి ఉంది. యుద్ధంలో జపాన్ అండమాన్ నికోబార్ దీవులను ఆక్రమించి ఐ.ఎన్.ఎకి అప్పగించటం జరిగింది. సుభాస్ చంద్ర బోస్ వాటికి షాహిద్, స్వరాజ్ అని నామకరణం చేసారు.

అయితే ఐ.ఎన్.ఎకి జపాన్ వారినుండి సరియైన ఆయుధ సరఫరా, శిక్షణ లేనికారణంగా అపజయాల బాట పట్టింది. అంతు చిక్కని రీతిలో సుభాస్ చంద్ర బోస్ మరణించటంతో ఆజాద్-హిద్ ఉద్యమం అంత్యదశకు చేరింది. యుద్ధంలో జపాన్ లొంగు బాటుతో భారత జాతీయ సైన్యానికి చెందిన సిపాయిలను భారత దేశానికి తీసుకురావటంతో పాటు వారిలో అనేకురి పై రాజద్రోహం ఆరోపింపబడింది. అయితే ఈ అప్పటకి బోస్ సాహస కృత్యాలు, క్రియాశీల కార్యకలాపాలు ప్రజల దృష్టిలో ఆదరణ పొందటంతో దేశీయ సిపాయల విశ్వాసం బ్రిటిష రాణి పట్లనుండి దూరమై భారత జాతీయ సైన్యానికి సహకరించిన వారిగా బ్రిటిష్ వారిచే భావించబడినవారిపైకి మరలింది. భారత జాతీయ సైనికుల పై విచారణ జరపటం ద్వారా బ్రిటిష్ భారత సైన్యంలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందిచవచ్చన్న బ్రిటిష్ ప్రభుత్వ భావన ఆచరణలో ఆశాంతిని రేకెత్తించి సైనికులలో బ్రిటిష్ వారికి సహకరించామనే అపరాధ భావనను రేకెత్తించింది. బోస్, భారత జాతీయ సైన్యం న్యాయం కోరకు పోరాడిన వీరులుగా యావత్తు భారత దేశం భావించటంతో బ్రిటిష్ భారత సైన్యం అన్యాయం వైపు పోరాడిన పక్షంగా పరిగణింప బడింది. ఈ పరిణామాలతో బ్రిటిష్ ప్రభుత్వ అస్థిత్వానికి వెన్నెముకైన భారత బ్రిటిష్ సైన్యం ఇంకెత మాత్రము విశ్వసింపదగినది కాదని ప్రభుత్వానికి తేటతెల్లం మయ్యింది. చివరకి ఈ పరిణామాలు ఎలా పరిణమించాయంటే సుభాస్ చంద్ర బోస్ ఆత్మ బ్రిటిష్ వారిని ఎర్రకోట బురుజులవరకూ వెంటాడిందని చెప్పటం అతిశయోక్తి కాజాలదు. అప్పటి కప్పుడు ఆకాశానికి ఎత్తబడిన సుభాస్ చంద్ర బోస్ వ్యక్తిత్వం బ్రిటిష్ వారిని ఆలోచనా విదానంలో గణనీయమైన మార్పుతీసుకు వచ్చి చర్చలద్వారా స్వతంత్రానికి బాటలు పరిచింది. యుద్ధం తరువాత భారత జాతీయ సైనికులపై జరిగిన విచారణలో అజాద్ హింద్ ఉద్యమం, భారత జాతీయ సైన్యం గురించిన కథలు ప్రజల్లోకి వచ్చాయి. అవి ఎంత భావోద్వేగాన్ని కలిగించాయంటే 1945లో భారత దేశంలోనే కాక ఇతర వలస రాజ్యాలలో తిరుగుబాటుకు భయపడి ప్రభుత్వం వాటి ప్రసారాన్ని నిలిపివేయవలసిందిగా బి.బి.సిని కోరింది. వార్తా పత్రికలు భారత జాతీయ సైనికులకు మరణ దండన విధించటాన్ని ప్రజలకు తెలియచెప్పాయి. తత్ఫలితంగా తరువాతి కాలంలో అనేక తిరుగుబాట్లు తలెత్తాయి. కోదరు చరిత్ర కారులు భారత జాతీయ సైన్యం, అజాద్ హింద్ ఉద్యమం చే ప్రేరణ పోదబడిన బ్రిటిష్ భారత సైన్యం భారత దేశానికి స్వతంత్రం తెచ్చిపెట్టాయని భావిస్తారు.

### క్విట్ ఇండియా

భారతీయులను రెండవ ప్రపంచ యుద్ధంలోకి పంపిచటానికి నిరసనగా భారతదేశ స్వాతంత్ర్యానికి గాంధీ ఇచ్చిన పిలుపు నందుకుని 1942 ఆగస్టులో క్విట్ ఇండియా ఉద్యమము ప్రారంభమైనది. యుద్ధం ప్రారంభమైన తరువాత 1939 సెప్టెంబరు మాసంలో వార్ధాలో జరిగిన కాంగ్రెస్ పక్ష కార్యనిర్వహణ సంఘ సమావేశాలలో ఫాసిజానికి వ్యతిరేకంగా షరతులతో కూడిన మద్ధతునిస్తూ కాంగ్రెస్ తీర్మానించింది. అందుకు ప్రతిఫలంగా కోరిన యుద్ధానంతర భారత స్వాతంత్ర్యయాన్ని బ్రిటిష్ వారు త్రిరస్కరించటం జరిగింది. 1942 లో ఐరోపా, ఆగ్నేయ ఆసియాలో ప్రతికూలించిన యుద్ధ పరిస్థితులలో భారత ఉపకండం అన్యమస్కంగా యుద్ధంలో పాల్గొనటం, బ్రిటీష్ భారత సైన్యంలో, భారతీయులలో పెరిగిన అసంతృప్తి బ్రిటీష్ వారిని భారతదేశాన్ని బుజ్జగించేదుకు ప్రేరేపించాయి. యుద్ధానంతరం భారతీయులకు అధికార బదలాయింపుకు ప్రతిఫలంగా యుద్ధంలో భారతీయుల సంపూర్ణ మద్దత్తు కూడగట్టటానికి బ్రిటీష్ వారు క్రిప్స్ ఆధ్వర్యంలో రాయబార బృందాన్ని భారతదేశానికి పంపించటం జరిగింది. అయితే స్వపరిపాలనకు నిర్దిష్ట సమయాన్ని సూచించలేకపోవటం, ఆధికార బదలాయింపుకు సరైన నిర్వచనాన్ని ఇవ్వలేక పోవటంతో పరిమితమైన పాలనాధికారాన్ని మాత్రమే ఇవ్వజూపిన క్రిప్స్ రాయబారం భారత ఉధ్యమకారులకు ఆమోదయోగ్యంకాలేదు. దీనితో చర్చ విఫలమైనాయి. కాంగ్రెస్ క్విట్ ఇండియా ఉద్యమాన్ని ప్రారంభించింది. ఉద్యమం యొక్క ముఖ్య ఉద్దేశం బ్రిటిషు ప్రభుత్వాన్ని రెండవ ప్రపంచ యుద్ధంలో చేసిన సహాయాన్ని అడ్డంపెట్టుకుని బేరసారాలకి దించడమే.

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ 1942 ఆగస్టు 8న క్విట్ ఇండియా తీర్మానాన్ని ఆమోదించింది. ఆ తీర్మానంలో కాంగ్రెస్ బ్రిటీష్ ప్రభుత్వం భారత ప్రజల కోరికలను ఆమోదించనట్లయితే దేశవ్యాప్త సత్యాగ్రహానికి పిలుపునిచ్చింది. బొంబాయి లోని గొవలియ టాంక్ మైదానంలో (తరువాత క్రాంతి మైదానంగా మార్చబడినది) ఆగస్టు 8న సత్యాగ్రహంతో చావో-బ్రతుకో తేల్చుకోవాల్సిందిగా గాంధీ గారు ఇచ్చిన పిలుపు ఉద్యమంమీద ఆయన నమ్మకానికి మచ్చుతునక. ఆ ఉపన్యాసంలో ప్రజలను స్వతంత్ర భారత పౌరులుగా జీవించాలని, బ్రిటీష్ ప్రభుత్వ ఆజ్ఞలను ధిక్కరించాలని పిలుపునిచ్చారు. అప్పటికే భారత-బర్మా సరిహద్దులలో జాపాన్ సైన్య పురోగతితో అప్రమత్తమైన ప్రభుత్వం గాంధీని అఘాకాన్ పాలెస్లో, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీని, జాతీయ నాయకత్వాన్ని అహ్మద్ నగర్ కోటలో బంధించింద. కాంగ్రెస్ ని నిషేధించటంతో పాటు గాంధీ గారి ఉపన్యాసం తరువాత 24 గంటల లోపే దాదాపు అందరు కాంగ్రెస్ నాయకులను ప్రభుత్వం నిర్బందించింది, వీరందరూ యుద్ధం సమయంలో జైలు జీవితం గడిపారు. దేశ వ్యాప్తంగా పెద్దయెత్తున ప్రదర్శనలు అందోళనలు జరిగాయి. కార్మికులు పెద్దయెత్తున సమ్మె చేసారు. ఉద్యమంలో పెద్దయెత్తున హింస చోటుచేసుకుంది. భారత విప్లవ సంఘాలు మిత్రరాజ్య సరఫరా వ్యవస్థలమీద బాంబు దాడులు చేశారు, ప్రభుత్వ ఆస్తులకు నిప్పు పెట్టారు. కాంగ్రెస్ ముస్లింలీగ్ వంటి ఇతర రాజకీయ శక్తుల మద్దత్తు పోందలేక పోయినప్పటికీ పెద్దయెత్తున ముస్లింల మద్దత్తు సంపాదించింది. బ్రిటష ప్రభుత్వం కఠినంగా వ్యవహరించి దేశ వ్యాప్తంగా లక్షమందికి పైగా జైళ్ళకు పంపింది. ప్రజాందోళన మీద లాఠీ దాడి చేయటంమే కాక అపరాధ రుసుమును విధించింది. త్వరలోనే ఉద్యమం నాయకత్వంలేని ఆందోళనగా మారి అనేక ప్రాంతీయ విప్లవ సంఘాల చేతులలోకి మళ్ళంది. గాంధీ గారి అహింసాయుత సిద్ధాంతాలకు వ్యతిరేకంగా అనేక సంఘటనలు చోటుచేసుకున్నాయి. అయితే 1943 వ సంవత్సరానికి క్విట్-ఇండియా ఉద్యమం నీరసించింది

### రాయల్ ఇండియన్ నేవీ తిరుగుబాటు

1946 ఫిబ్రవరి 18లో ముంబాయిలో ఓడలలోను, రేవులలోను "రాయల్ ఇండియన్ నేవీ"లో పనిచేసే భారతీయ నావికుల సమ్మె, తదనంతర తిరుగుబాటు, రాయల్ ఇండియన్ నేవీ తిరుగుబాటుగా పిలువబడ్డాయి. ముంబయి రేవులో మొదలైన తిరుగుబాటు కరాచీ నుండి కలకత్తా వరకు వ్యాపించింది. ఇందులో 78 ఓడలు, 20 రేవులు, 20వేల నావికులు పాలు పంచుకున్నారు. నావికాదళంలోని సాధారణ పరిస్థితులు, భోజన సదుపాయాల కారణంగా మొదలైన ఈ సమ్మెకు, బ్రిటిషు అధికారుల జాతి వివక్ష, జాతీయ వాద సమర్థకులపై క్రమశిక్షణా చర్యలు అంతర్వాహినులుగా ఉన్నాయి. 18న మొదలైన ఈ సమ్మెకు, 19 సాయంత్రానికల్లా "కేంద్ర నావికా సమ్మె కమిటీ" ఎన్నికయింది. సిగ్నల్ మాన్ లలో ముఖ్యుడైన ఎం. ఎస్. ఖాన్ అధ్యక్షుడిగాను, పెట్టీ ఆఫీసర్ టెలిగ్రాఫిస్టు మదన్ సింగ్ ఉపాధ్యక్షుడిగాను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. భారత జాతీయ సైన్యపు కథనాలతో ఉత్తేజితులైన భారతీయులు ఈ సమ్మెకు భారీ మద్దతునిచ్చారు. పలు ప్రదర్శనల ద్వారా ఈ తిరుగుబాటుకు మద్దతు లభించింది. వీటిలో బోల్షివిక్-లెనినిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా, సిలోన్ అండ్ బర్మా వారి పిలుపుతో జరిగిన ఒక రోజు ముంబయ్ సార్వత్రిక సమ్మె కూడా ఒకటి. ఈ సమ్మె ఇతర నగరాలకు వ్యాపించింది. వాయుసేన, ఆయా నగరాల ప్రాంతీయ పోలీసులు కూడా సమ్మెలో దిగారు. నావికాదళ సభ్యులు తమను తాము "భారత జాతీయ నావికాదళం"గా ప్రకటించుకొని, బ్రిటిషు అధికారులకు ఎడమచేతి అభివాదాలు (సెల్యూట్) చేయనారంభించారు. కొన్ని చోట్ల, భారత బ్రిటిషు సైన్యంలోని, నాన్ కమిషన్డ్ అధికార్లు బ్రిటిషు ఉన్నతాధికార్ల ఉత్తర్వులను బేఖాతరు చేసి ఉల్లంఘించారు. చెన్నై, పూనెలలోని బ్రిటిష్ సైనిక శిబిరాలలో సైతం తిరుగుబాటు గాలులు వీచాయి. కరాచి మొదలుకొని కలకత్తా వరకు భారీ విధ్వంసకాండ జరిగింది. ఓడలపై మూడు జండాలు (కాంగ్రెసు, ముస్లిం లీగు, కమ్యూనిస్టు పార్టి ఆఫ్ ఇండియా ల), తిరుగుబాటుదారుల సామరస్యానికి ప్రతీకగా ఎగురవేయబడటం ప్రఖ్యాతిగాంచింది..

### ఉద్యమాల ప్రాధాన్యత

స్వతంత్ర్య పోరాటంలో భాగాలైన వివిధ ఉద్యమాలు, సంఘటనల ప్రాధాన్యం, వాటి విజయాలు, వైఫల్యాలు చరిత్రకారుల చర్చలో భాగం. కొందరు చరిత్ర కారులు క్విట్-ఇండియా ఉద్యమాన్ని వైఫల్యంగా భావిస్తారు. వీరు అప్పటి బ్రిటిష్ ప్రధాని భారతదేశాన్ని వదిలి వెళ్ళటానికి భారతీయ సైన్యంలో ప్రబలిన అసంతృప్తిని ముఖ్యకారణంగా పేర్కొంటూ క్విట్-ఇండియాని బలహీనమైన కారణంగా వర్ణించారు. అయితే కొందరు భారత చరిత్రకారులు "క్విట్-ఇండియా" నే విజయం సాధించిందని భావిస్తారు. యుద్ధానంతరం సన్నగిల్లిన బ్రిటిషు సామ్రాజ్య ఆర్థిక, సైనిక, రాజకీయ వనరులతో పాటు, క్విట్-ఇండియా ద్వారా వ్యక్తమైన భారత ప్రజల బలమైన వ్యతిరేకత బ్రిటీష్ ప్రభుత్వ స్థైర్యాన్ని దెబ్బతీసిందని నిస్సందేహంగా చెప్పవచ్చు. అయితే వారు 1947లో జరిగిన అధికార బదలాయింపుకు విప్లవ పోరాటాల పాత్రను విస్మరిస్తారు. ఏది ఏమైనప్పటికీ కోట్లాది ప్రజలు, చరిత్రలో అపూర్వమైన విధంగా, ఒక త్రాటిపై నిలచి, ఏకకంఠంతో స్వాతంత్ర్యమే వారి ఏకైక లక్ష్యమని ప్రకటించడమే స్వాతంత్ర్యసాధనకు ముఖ్యకారణమని విస్మరించరాదు. ప్రతి తిరుగుబాటు, ఎదిరింపు చర్యలు ఆ అగ్నికి ఆజ్యం పోశాయి. దీనికి తోడుగా అప్పుడే యుద్ధపరిణామాల నుండి తేరుకుంటున్న తమ సామ్రాజ్యంలో, అణచివేతకు బ్రిటిషు ప్రజల, సైన్యాల మద్దతు లేకపోవటం కూడా ఒక కారణం.

### స్వాతంత్ర్యం, 1947 - 1950 మధ్య పరిణామాలు

చివరి బ్రిటీష్ గవర్నర్ జనరలైన విస్కౌంట్ లూయిస్ మౌంట్బాటెన్ 1947 జూన్ 3 న బ్రిటీష్ ఇండియాని లౌకిక భారత దేశంగాను, ఇస్లామిక్ పాకిస్తాన్ గాను విభజిస్తున్నట్లు ప్రకటించారు. 1947 ఆగస్టు 14న పాకిస్తాన్, 1947 ఆగస్టు 15 న భారత దేశం స్వతంత్ర దేశాలుగా అవతరించాయి. స్వాతంత్రయానంతరం హిందూ ముస్లిం ల మధ్య తీవ్ర మతఘర్షణలు తలెత్తాయి. అప్పటి భారత ప్రధాని నెహ్రూ, ఉపప్రధాని వల్లభాయ్ పటేల్ మౌంట్బాటెన్‌ని గవర్నర్ జనరల్‌గా కొనసాగవలసిందిగా కోరారు. 1948 లో అయన స్థానంలో చక్రవర్తి రాజగోపాలాచారి గవర్నర్ జనరల్ గా నియమితులైనారు. 565 సంస్థానాలని భారతదేశంలో విలీనం చేసే బాధ్యతను పటేల్ స్వీకరించారు. ఆయన తన ఉక్కు సంకల్పం నిజాయితీలతో కూడిన విధానాలతో ఏకీకరణ సాధించారు. బలప్రయోగంతో జూనాఘడ్, జమ్మూ-కాశ్మీర్, హైదరాబాద్ ఆపరేషన్ పోలో సంస్థానాల విలీనాలు ఆయన ఉక్కు సంకల్పానికి మచ్చుతునకలు.

1949 నవంబరు 26 లో రాజ్యంగ పరిషత్ రాజ్యాంగ రచనను పూర్తిచేసింది. 1950 జనవరి 26 వ భారతదేశం గణతంత్ర రాజ్యంగా అవతరించింది. రాజ్యాంగ పరిషత్ డా॥ రాజేంద్ర ప్రసాద్‌ని ప్రథమ రాష్ట్రపతికా ఎన్నుకోవటంతో ఆయన రాజగోపాలా చారినుండి బాధ్యతలు స్వీకరించారు. స్వతంత్ర సర్వసత్తాక భారతదేశంలో గోవా 1961, పాండిచ్చేరి 1953-54, సిక్కింలు 1975 లో విలీనమయ్యాయి. 1952 లో మొదటి సార్వత్రిక ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలలో 62 శాతం పౌరులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

స్వతంత్ర భారత వజ్రోత్సవాల వేడుకలు సందర్భముగా యావత్ భారతావనికి శుభాకాంక్షలు!

జై భారత్!

-శారద శృంగేరి
9490 26 1119

## వజ్రోత్సవలో భాగంగా సంకేపల్లిలో ముగ్గుల పోటీలు

### విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన ఎంపీపీ, జెడ్పీటీసీ

రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 19: (నేటినిజం ప్రతినిధి): స్వాతంత్ర వజ్రోత్సవాలలో భాగంగా శుక్రవారంవేములవాడ అర్బన్ మండలం సంకేపల్లి గ్రామంలో సర్పంచ్ జింక సునీత వేణు ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు ఏర్పాటు చేశారుఈ సందర్భంగా మహిళలు ముగ్గుల పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని రంగురంగుల ముగ్గులు వేశారుకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ బూర వజ్రమ్మ బాబు జడ్పిటిసి మ్యాకల రవి ఎంపీడీవో శ్రీధర్లు హాజరై ముగ్గుల పోటల్లో పాల్గొన్న మహిళలకు బహుమతి ప్రధానోత్సవం చేశారుమొ దటి బహుమతి సింహరాశి మానస, రెండవ బహుమతి నాంపల్లి రమ్య, మూడోవ బహుమతి సంధ్యలు అందుకున్నారు కార్యక్రమంలో సెక్రెటరీ మల్లేశం వైద్య కమిటీ చైర్మన్ పండుగ శంకర్ టిఆంఎస్ వైస్ ప్రెసిడెంట్ పోచంపల్లి కనకరాజు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పార్వతి తిరుపతి జింక శ్రీధర్ మహిళలు పాల్గొన్నారు

### నారాయణ కాలేజీ ఘటనపై స్పందించిన విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

హైదరాబాద్, ఆగష్టు 19: బాగ్ అంబర్ పేటలోని నారాయణ కాలేజీలో జరిగిన సంఘటనపై రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి. సబితా ఇంద్రారెడ్డి స్పందించారు. ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని ఆమె ఆదేశించారు. ఈ మేరకు ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శికి ఆదేశాలు జారీ చేశారు. విచారణ నివేదిక అందిన వెంటనే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి చెప్పారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు చేపట్టాలని అధికారులకు మంత్రి సూచించారు. కాలేజీ నుంచి విద్యార్థికి టీసీ అందకపోవడంతో ప్రిన్సిపల్‌ను నిలదీసేందుకు వెళ్లిన సమయంలో విద్యార్థి నేత ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. ఈ సమయంలో విద్యార్థి నేత ఒంటిపై పెట్రోలు పోసుకున్నాడు. పక్కనే కృష్ణాష్టమి సందర్భంగా అక్కడ దీపం వెలిగించి ఉండటంతో అది అంటుకొని అతనికి తీవ్రమైన గాయాలయ్యాయి. అతన్ని కాపాడేం దుకు ప్రయత్నించిన ప్రిన్సిపల్, మిత్రుడు కూడా గాయాలపాలైనట్లు పోలీసులు తెలిపారు.

## 75వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 'యూరిన్ లీకేజ్ సే ఆజాదీ ముబారక్' వేడుకలను జరుపుకున్న పెద్దల డ్రై ప్యాంట్లు

హైదరాబాద్, ఆగష్టు 19: ఫ్రెండ్స్ డ్రై ప్యాంట్స్ - నోబెల్ హైజీన్ యొక్క ఫ్లాగ్‌షిప్ బ్రాండ్, ఇది ఆపుకొనలేని వారి కోసం ప్రత్యేకంగా రూపొందించబడింది, భారతదేశం యొక్క 75వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని తన స్వాతంత్ర్య ప్రచారం "ఆజాదీ ముబారక్"తో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరుపుకుంది. ఆజాదీ ముబారక్‌ను వారి ప్రచార టోన్, బ్రాండ్ వాగ్దానంతో, వారు ఆపుకొనలేని మూత్రం లీకేజీ గురించి అవగాహన కల్పించడం ద్వారా వర్గాన్ని కించపరిచే లక్ష్యంతో ఉన్నారు. ఈ సంవత్సరం వారు ఆన్-గ్రౌండ్ కార్యకలాపాల ద్వారా వినియోగదారుల కోసం రాష్ట్రంలోని ఎంపిక చేసిన జిల్లాల్లో ప్రచారాన్ని విస్తరించారు. ఆగస్టు 15వ తేదీకి వారం రోజుల ముందు నుంచి ఈ అవగాహన యాత్ర నెలాఖరు వరకు కొనసాగనుంది. హైదరాబాద్ బ్రాండ్ టీమ్ చార్మినార్, మక్కామజిద్, గోల్కొండ పోర్ట్ మరియు నెక్లెస్ రోడ్‌తో నవా నగరంలోని చారిత్రక ప్రదేశాలలో ఆన్-గ్రౌండ్ ప్రచారాన్ని సక్రియం చేసింది. వారు ఉచిత షుగర్ రక్తపోటు పరీక్షా శిబిరాన్ని కూడా నిర్వహించారు. అక్కడ 250 మందికి పైగా పౌరులు పరీక్షించబడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ అవగాహన కార్యక్రమాలలో పాల్గొన్న బృందం మొత్తం స్వచ్ఛందంగా అడల్ట్ డైపర్‌ను ధరించారు. వాడుకలో సౌలభ్యం గురించి దారి పొడవునా అందరికీ హైలైట్ చేస్తూ స్నేహితులు. అడల్ట్ డైపర్‌ల వాడకాన్ని నిర్వీర్యం చేయడం మరియు ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండే సులభమైన పరిష్కారాన్ని వారు సిఫార్సు చేస్తున్నందున ఆపుకొనలేని గురించి అవగాహన పెంచడం దీని ఉద్దేశ్యం. మరోవైపు వైజాగ్ బ్రాండ్ టీమ్ రోడ్ షో నిర్వహించి ప్రజలను తమ జీవితాలతో జీవించేలా ప్రోత్సహించింది. ధైర్యం, బలం. నగరంలోని అన్ని కీలక పాయింట్ల మీదుగా రోడ్ షో ఏర్పాటు చేసింది. నోబెల్ హైజీన్ మార్కెటింగ్ డ ఇ-కామర్స్ వైస్ ప్రెసిడెంట్ కార్తీక్ జోహరి మాట్లాడుతూ, "మూడవ సంవత్సరంలో, మునుపటి ప్రతిస్పందన ద్వారా ప్రోత్సహించబడిన, మేము మా ఆజాదీ ముబారక్ ప్రచారాన్ని రిటైల్ స్థాయిలో పెంచాలని నిర్ణయించుకున్నాము. దీనితో మా లక్ష్యం ఉంది. మూత్రం లీకేజీ సమస్యను పరిష్కరించడానికి మరియు ఆపుకొనలేని స్థితి గురించి అవగాహన కల్పించడానికి దాని బాధితులకు సంఘీభావం తెలియజేస్తుంది. స్వాతంత్ర్యం వచ్చిన 75 సంవత్సరాల తర్వాత కూడా చాలా మంది ప్రజలు ఆజాదీ లేకుండా జీవిస్తున్నారు; చాలా వరకు వారి స్వంత జైళ్ల కారణంగా. మా ప్రేక్షకులు పూర్తిగా మూత్రం లీకేజీని గ్రహించారని మేము ఆశిస్తున్నాము. నిర్వహించదగిన-అజాదీ ఒక డైపర్ దూరంలో ఉంది." అని తెలిపారు. సేల్స్ వైస్ ప్రెసిడెంట్ వివేక్ భట్నాగర్ మాట్లాడుతూ "ప్రజలు వీలైనంత సంతృప్తికరమైన జీవితాన్ని గడపాలని నోబెల్‌లో మా బృందం మొత్తం ఉద్వేగభరితంగా విశ్వసిస్తుంది. ఈ సంవత్సరం మేము ఋతు పరిశుభ్రత మరియు శిశువు సంరక్షణను కూడా చేర్చడానికి మా అవగాహన డ్రైవ్‌ను విస్తరించాము. ప్రజలు తమ సమస్యలను పరిష్కరించగల మరియు జీవితాన్ని సులభతరం చేసే ఉత్పత్తులు ఉన్నాయని అర్థం చేసుకోవాలి! సృజనాత్మక అవగాహన ప్రచారాన్ని అమలు చేయడంలో మా అమ్మకాల బృందం అత్యున్నత స్థాయికి చేరుకుంది. అవి ఆపలేనివి!" అని అన్నారు. ఫ్రెండ్స్ అడల్ట్ డైపర్ అనేది కేటగిరీ మార్కెట్ వాటాలో 60% కంటే ఎక్కువ ఉన్న భారతదేశంలో అత్యధికంగా అమ్ముడైన అడల్ట్ బ్రాండ్. నోబెల్ హైజీన్ ద్వారా తయారు చేయబడిన ఈ బ్రాండ్ ఓవర్‌నైట్, ప్రీమియం మరియు ఈజీ వేరియంట్‌ల ప్యాంట్ మరియు టేప్-స్టైల్ డైపర్‌లను తయారు చేస్తుంది,

## స్వాతంత్ర్య వజ్రోత్సవాల భాగంగా రుద్రవరంలో ముగ్గుల పోటీలు

రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 19: (నేటినిజం ప్రతినిధి): 7 5 వ స్వాతంత్ర్య వజ్రోత్సవాలు భాగంగా వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ నిర్వహించారు. గ్రామానికి చెంది